జనరాజకీయం కోసం...

రూ॥ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి-1 సంచిక - 23 పక్షపత్రిక డిసెంబరు1-15, 2010




## 2జి స్పెక్ట్రమ్ లైసెన్సుల రద్దు కోరుతూ పోస్టుకార్డు మనియార్డర్లతో ఉద్యమం



# శ్రీకాకుళం జిల్లా



ప్రజలతో ముఖాముఖి



ప్రజలతో ముఖాముఖి



ప్రజలతో ముఖాముఖి




జిల్లా కమిటీ సమావేశం



ప్రజలతో ముఖాముఖి



ప్రజలతో ముఖాముఖి




నిరాహార దీక్ష శిబిరం సందర్శన



ప్రజా సమస్యల పరిశీలన



ఒక సంపూర్ణ విప్లవానికి కేవలం అసంతృప్తి ఉంటే సరిపోదు. న్యాయము, రాజకీయ, సామాజిక హక్కుల అవసరం ప్రాధాన్యతల పట్ల ప్రగాఢమైన, పరిపూర్ణమైన విశ్వాసము కలిగి ఉండాలి.

– డా॥బి.ఆర్. అంబేద్కర్

## లోపలి పేజీల్లో...


2-జీ సెక్ట్రం లైసెన్సుల్ని రద్దు చేసి తిరిగి కేటాయించండి ........ 5
రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యం........ 8
ప్రపంచ అవినీతి వ్యతిరేక దినం........ 10
సర్వజన సత్తా........ 12
1983 ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టానికి ప్రతిపదించిన సవరణలు ........ 14
పోరుబాటకు సిద్ధం కండి........ 18
స్వయం ప్రతిపత్తి గల అవినీతికి వ్యతిరేక కమీషన్ ఏర్పాటు చేయండి........ 19
రాష్ట్రం అరాచకత్వం అంచున ఉంది........ 20
క్వింటాలుకు రూ॥ 15,000 మద్దతు ధర ప్రకటించాలి........ 21
కొత్త సహకార చట్టం కుట్రపూరితం ప్రజాస్వామికం........ 22
జేపీ జిల్లాల పర్యటన........ 23
జిల్లాల సమాచారం........ 29


# పంటల భీమా నిధులు తక్షణమే విడుదల చేయాలి

సంపాదకీయం

పంటల బీమా ద్వారా రైతుకు లభించే పరిహారమే అరకొర అనుకుంటే అది కూడా సక్రమంగా వచ్చే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయటం లేదు. సర్కారు అలసత్వం వల్ల 2009 ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి బీమా పరిహారం సుమారు రూ. 699.48కోట్లు ఇప్పటికి ఆరునెలలు గడుస్తున్నా విడుదల కాలేదు. సకాలంలో రాకపోతే బీమా ప్రయోజనమేమిటి కష్టాల్లో ఉన్న రైతుకు చేయూతనిచ్చే బీమా సొమ్మును కేంద్రం నుంచి విడుదల చేయించేందుకు ఒత్తిడి చేయాల్సిన రాష్ట్రప్రభుత్వమే బీమా ప్రతిపాదనలు నెలల తరబడి ఆలస్యమవుతున్నా పట్టించుకోలేదు. ఎట్టకేలకు కేంద్రం ఆమోదం లభించి నిధులు విడుదలైనా రాష్ట్రం తన వంతు నిధుల్ని ఇప్పటిదాకా విడుదల చేయకపోవటం గర్హనీయం. పంటల బీమా ద్వారా రైతులకు పరిహారాన్ని అత్యవసరంగా భావించి రాష్ట్రప్రభుత్వం తక్షణం తన వంతు రూ. 268.42 కోట్లను విడుదల చేయాలి.

**రైతుకు పంట నష్టపరిహారం లభించేలా నిబంధనల్ని సవరించాలి**

మరోవైపు, రైతులు బీమా చేసినప్పుడు బ్యాంకు రుణాలకే పరిమితం కాకుండా, పంట నష్టానికి కూడా పరిహారం అందేలా నిబంధనల్ని సవరించాలి. రైతులందరూ బీమాను సద్వినియోగం చేసుకునేందుకు తగిన ఏర్పాట్లను చేపట్టాలి. "ప్రభుత్వం పరపతి విధానాన్ని చేజేతులా ధ్వంసం చేయటం వల్ల, బ్యాంకులు రైతులకు ఒక క్రమపద్ధతి లేకుండా ఇష్టానుసారం రుణాల్నివ్వటం వల్ల బీమా దరఖాస్తుకు చాలామంది రైతులకు అవకాశం లేకుండాపోతోంది. కొంతమంది రైతులకు ఖాతాలు తెరవటానికి కూడా బ్యాంకులు అంగీకరించటం లేదు. అసలు ఈ వివరాలే రైతులకు తెలియకపోవటం వంటి కారణాల వల్ల చాలామంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేకపోతున్నారు. పంటల బీమా ప్రీమియం చెల్లింపులో రైతులకు నిబంధనల ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలి. పంటనష్టం కూడా తిరిగి వచ్చేట్టుగా సకాలంలో బీమా పరిహారం అందించాలి". ★

**నీ గురించి పూర్తిగా తెలుసుకుని కూడా నిన్ను ప్రేమించే వ్యక్తే నీ స్నేహితుడవుతాడు**

– ఇ హబ్బర్డ్

# లోక్‌సత్తా టైమ్స్ - కొత్త రాజకీయ పక్షపత్రిక

*డిసెంబర్ 1-15, 2010 సంపుటి - 1 సంచికలు - 23*

ప్రధాన సంపాదకులు : డా॥ జయప్రకాష్ నారాయణ్

సంపాదకవర్గం : జి. రాజారెడ్డి
సి.హెచ్. మాధవరావు
గరిమెళ్ళ నారాయణ
కె.వి. కుటుంబరావు

వర్కింగ్ ఎడిటర్ : కొంగర గంగాధర రావు

ప్రచురణ కర్త : డా॥ జయప్రకాష్ నారాయణ్
ఫ్లాట్ నం. బి 504, పాషాకోర్ట్సు, సోమాజిగూడ, హైదరాబాద్ - 500 082
ముద్రణ : కళాజ్యోతి ప్రాసెస్ ప్రై. లి., 1-1-60/5, ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్, హైదరాబాద్

**పోస్ట్ బాక్స్ నెంబర్ 100, హైదరాబాద్ - 500 004**


# స్పందన

ఎట్టకేలకు రైతు సమస్యలపై స్పందించేందుకు లోక్‌సత్తా నాయకులు డా॥ జయప్రకాష్ నారాయణ్ నడుంకట్టడం అభినందనీయం. ఇకనైనా ప్రభుత్వాలు రైతుల కష్టనష్టాలను మోడుబారిన వారి జీవితాలను చక్కదిద్దేందుకు సరియైన పంథాను ఎంచుకుంటాయని ఆశిద్దాం. జేపీ చెప్పినట్లుగా గ్రామాల్లోని రైతు జీవితాలు బాగుపడితే భారతదేశం నిజంగా బాగుపడుతుంది. డా॥ స్వామినాధన్ కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా రైతులకు పెట్టుబడిపై తగినంత ఆదాయంతో రైతులకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వాలు నిర్ణయించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని రాత్రనక, పగలనకా శ్రమించి పండిన పంటలను కోయలేక, అమ్మలేక రైతులు బుగ్గిపాలు చేస్తుంటే - పాలకులు దేశం అభివృద్ధి పధాన పయనిస్తోందని, అగ్రరాజ్యంగా అవతరిస్తోందని గొప్పలకు పోవడం సిగ్గుచేటు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు వెంటనే రూ॥ 200/- బోనస్ ప్రకటించి, ఎగుమతులకు అవకాశమిచ్చి రైతులను ఆదుకుంటుందని ఆశిద్దాం.

**- దయాకర్ రెడ్డి, నెల్లూరు**

**మీరూ రాయండి :** లోక్‌సత్తా టైమ్స్ మీ పత్రిక. పత్రికలో మీకు నచ్చినవీ, నచ్చనివీ, కోరుకుంటున్నవీ... ఏవైనా మాకు ప్రతినెలా 5వ, 20వ తేదీల్లోగా తెలియజేయండి. కొత్త రాజకీయానికి ప్రజల్ని కేంద్రబిందువుగా తీర్చిదిద్దేందుకు ఈ పత్రికను ఉపయోగించుకోండి.

**చరిత్ర చదవడం కాదు - చరిత్ర సృష్టించాలి** – నెహ్రూ

# రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పక్షపత్రిక ఎటువంటి భావజాలంతో వెలువడుతుందో మీ అందరికీ తెలుసు, ఇందుకు అనుగుణమైన రచనల్ని ఎవరైనా నేరుగా పత్రిక చిరునామాకు పంపవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | కలర్ |
|---|---|---|
| 1/8 పేజీ (వి కార్డు) | రూ॥ 1000 | రూ॥ 1500 |
| 1/4 పేజీ | రూ॥ 2000 | రూ॥ 3000 |
| సగం పేజీ | రూ॥ 4000 | రూ॥ 6000 |
| పూర్తి పేజీ | రూ॥ 8000 | రూ॥ 12000 |
| సెంటర్ స్ప్రెడ్ | రూ॥ 12000 | రూ॥ 18000 |
| బ్యాక్‌పేజీ | - | రూ॥ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | రూ॥ 15000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | రూ॥ 12000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.
- దయచేసి మీ ప్రకటనలు ప్రతినెలా 5వ, 20వ తేదీల్లోగా పంపించగలరు.
- ప్రకటన రుసుము ముందుగానే చెల్లించగలరు

## మీ ఫీడ్‌బ్యాక్ పంపవలసిన చిరునామా


ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,
ఫ్లాట్ నం. బి 504, పాషాకోర్ట్సు, సోమాజిగూడ,
హైదరాబాద్ - 500 082
ఫోన్: 040-2323 1818
loksattatimeslsp@gmail.com


## లోక్‌సత్తా టైమ్స్ చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. లోక్‌సత్తా టైమ్స్ అభిమానులకు, పార్టీ సభ్యులకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తుంది. మీ దగ్గరలోని లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యాలయాలను గాని, హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయాన్ని గాని సంప్రదించగలరు. ఫోన్: 040-2323 1818.

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ- మెయిల్ చెయ్యవచ్చు.

విడి ప్రతి : రు. 10
ఏడాది చందా : రు. 200
మూడేళ్ళ చందా : రు. 500


బుక్ & కవర్ డిజైన్ : **సునీత ఆరిమిల్లి**
డి.టి.పి : **టి. జ్యోతి**
ఫోటోలు : **ఎన్. సంజీవ్ కుమార్**

# 2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని రద్దు చేసి తిరిగి కేటాయించండి

టెలీకాం మంత్రి ఎ. రాజా కేటాయించిన 2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని వెంటనే రద్దు చేసి, అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ ద్వారా తిరిగి కేటాయించాలి లేదా ప్రభుత్వరంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్‌కు అప్పగించాలి.

కేవలం రాజా రాజీనామా చేయటం లేదా ప్రధానమంత్రి రాజాను కేబినెట్ నుంచి తొలగించటం లేదా ఆయన్ను జైల్లో పెట్టటం వంటి చర్యలు సరిపోవు. వాటి వల్ల దేశానికి జరిగిన నష్టం పూడదు. రాజా అవినీతి కార్యకలాపాల్లో భాగస్వామి అయినట్టు తగినన్ని నిర్దిష్ట సాక్ష్యాధారాలున్నాయి. "లైసెన్సులకు దరఖాస్తులు చేసుకునే తుది గడువును రాజా ఏకపక్షంగా మార్చారు, మొదట వచ్చినవారికే మొదటి కేటాయింపు విధానాన్ని అనుసరించారు, మొబైల్ టెలిఫోన్ రంగంలో ఉధృతమైన వృద్ధిని పట్టించుకోకుండా పాతరేట్లకే కేటాయించారు, ట్రాయ్, న్యాయ మంత్రిత్వ శాఖ, ప్రధానమంత్రి ఇచ్చిన సలహాలను తుంగలో తొక్కారు''. టెలీకాం రంగంలో ఎటువంటి అనుభవం లేని కంపెనీలు రాత్రికి రాత్రి పుట్టుకొచ్చి లైసెన్సుల్ని కొట్టేసి, మళ్లీ కొన్నివారాల లోపే ఎటువంటి పనులూ చేపట్టకుండా వాటిని వేరే కంపెనీలకు అమ్ముకుని వేలకోట్లు దండుకోవటం రాజాపై కేసును మరింత బలపరుస్తున్నాయి.

లాలూచీతో జరుగుతున్న అటువంటి అవినీతి కలాపాలకు భవిష్యత్తులో అడ్డుకట్ట వేయటానికి భారత ప్రభుత్వం ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలి. ప్రభుత్వ వ్యవస్థ- అవతలి పక్షం మధ్య ఏమైనా లాలూచీ ఉందని తేలితే ఆ ఒప్పందం వెంటనే రద్దయ్యేలా చట్టంలో ఏర్పాటు ఉండాలి. అటువంటి చట్టం కార్పొరేట్ సంస్థల లాలూచీల్ని కట్టడి చేస్తుంది. వాళ్లు పొందిన లాభాలన్నిటినీ కోల్పోవాల్సి వస్తుంది కాబట్టి అక్రమాలకు పాల్పడే అవకాశాలు తగ్గుతాయి.

దాంతోపాటు, కార్పొరేట్ సంస్థల వల్ల ప్రభుత్వం అనవసర ఖర్చు చేయాల్సి వచ్చినా, చట్టబద్ధ ఆదాయాన్ని కోల్పోయినా లేదా పర్యావరణం ఎటువంటి నష్టానికి గురైనా దోషులకు కఠిన పరిహారాల్ని విధించేలా కోర్టుల్ని బలోపేతం చేయాలి. "వచ్చిన నష్టానికి ఐదు రెట్లు పెనాల్టీ విధించాలి''. ప్రధానమంత్రి వ్యక్తిగతంగా మచ్చలేని వ్యక్తిగా పేరొందినా, అవినీతిపరులున్న ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్నారు. ఆ రెండు చట్టాల్నీ తీసుకొచ్చి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి.

లైసెన్సులు, కాంట్రాక్టులు, గనుల లీజులు, స్పెక్ట్రంలాంటి విలువైన, పరిమిత వనరుల కేటాయింపులో అవినీతితో ప్రభుత్వ ఖజానాను, ప్రజల్ని దెబ్బతీసి ప్రైవేటు రంగం వృద్ధి చెందేలా చేస్తున్నారు. "ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులపై అవినీతిపై విచారణ జరిపేందుకు జాతీయ, రాష్ట్రస్థాయిల్లో రాజ్యాంగ సంస్థల్ని ఏర్పాటు చేయాలి, స్వతంత్ర ప్రతిపత్తిగల అవినీతి నిరోధక కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. జ్యుడీషియరీ నుంచి తీసుకున్న ప్రాసిక్యూషన్‌తో కేసుల్ని విచారించాలి. "త్వరితగతిన, తప్పనిసరిగా దోషుల్ని శిక్షించి వారి అక్రమాస్తుల్ని స్వాధీనం చేసుకోవటం ద్వారా మాత్రమే అవినీతిని కట్టడి చేయగలం".

స్వతంత్ర భారత చరిత్రలో అతిపెద్ద కుంభకోణంగా పేరుమోసిన 2-జీ స్పెక్ట్రం కేటాయింపులపై ఇప్పుడు ఎన్నికల ప్రయోజనాలతో ముడిపడిన రాజకీయ చర్చ జరుగుతోంది, దానివల్ల ప్రయోజనముండదు. దేశప్రయోజనాలకు సంబంధించిన మౌలిక అంశాలు, ప్రయోజనాలు ఆ అంశంలో ఇమిడివున్నందున వాటి మీద రాష్ట్ర, దేశ ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉంది. "అందుకోసమే లోక్‌సత్తా పైన పేర్కొన్న లోతైన వాస్తవాలను లక్షలాది మంది భారతీయులకు తెలియచేసేందుకు ఈ-మెయిళ్లు, ఇతర మార్గాల ద్వారా ప్రచారం చేస్తుంది".

## 2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు వెళ్లనున్న లోక్‌సత్తా

విశృంఖలంగా, సర్వాంతరయామిగా మారిన అవినీతిపై పార్టీ చేస్తున్న బహుముఖ పోరాటంలో భాగంగా... అవినీతిమయమైన 2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని రద్దు చేసి, తిరిగి అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ ద్వారా కేటాయించాలని సుప్రీంకోర్టుకు వెళ్లాలని లోక్‌సత్తా నిర్ణయించింది.

2-జీ స్పెక్ట్రంపై సుప్రీంకోర్టులో సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ దాఖలు చేసిన కేసులో కక్షిదారుగా చేరటమో లేదా అవసరమైతే లోక్‌సత్తాయే కొత్తగా పిటిషన్ దాఖలు చేయటమో చేస్తుంది.

ఒక మంత్రికి రూ.15కోట్లు లంచం ఇవ్వటానికి సిద్ధపడనందుకే టాటాలు విమానయాన వ్యాపారంలోకి అడుగుపెట్టలేదు అని టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా వెల్లడించిన వాస్తవం... అవినీతి నిరోధానికి వ్యవస్థీకృత ఏర్పాట్లు చేయాల్సిన తక్షణావసరాన్ని మరోమారు స్పష్టంచేసింది.

2-జీ స్పెక్ట్రంపై ప్రస్తుతం మీడియాలో, రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చల్లో చాలావరకు కేవలం నిందిత మంత్రి ఎ. రాజా భవిష్యత్తు గురించో, కాంగ్రెస్- డీఎంకే పొత్తు గురించో, ఎటువంటి విచారణ జరగాలనే అంశం గురించో మాత్రమే

జరుగుతున్నాయి తప్ప దేశభవిష్యత్తుకు కీలకమైన వ్యవస్థీకృత ఏర్పాట్లపై జరగటం లేదు.

"ఈ భయంకరమైన కుంభకోణం అవినీతిమయమైన రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయటానికి ఓ అద్భుతావకాశం" అందుకు కొన్ని నిర్దిష్టమైన చర్యల్ని చేపట్టాలి.

2-జీ స్పెక్ట్రం భారీ కుంభకోణం జరిగిందనటంలో, టెలికాం మంత్రితోపాటు కొందరు ఉన్నతాధికారులు స్పష్టమైన సాక్ష్యాధారాలతో పట్టుబడ్డారనటంలో ఎవరికీ భిన్నాభిప్రాయాలు లేవు. విలువైన, పరిమితమైన స్పెక్ట్రంను పోటీ బిడ్డింగ్‌లు లేకుండా మొదట వచ్చిన వారికే మొదటి అవకాశం ప్రాతిపదికన కేటాయించటం, దరఖాస్తుల పరిశీలనకు తుదిగడువును ఏకపక్షంగా ముందుకు జరపటం, దేశంలో శరవేగంగా పెరుగుతున్న టెలిఫోన్ సాంద్రతను పరిగణనలోకి తీసుకోకుండా అసాధారణ తక్కువ రేటుకు స్పెక్ట్రంకు నిర్ణయించటం, దరఖాస్తుదారులకు అర్హత ప్రాతిపదికల్ని ఏర్పరచకపోవటం, లైసెన్సుల్ని పొందిన అనామక సంస్థలు ఎటువంటి ప్రజోపయోగాన్ని చూపకుండానే ప్రభుత్వానికి చెల్లించిన ఫీజు కన్నా అనేకరెట్లు ఎక్కువకు రోజుల వ్యవధిలోనే లైసెన్సుల్ని అమ్ముకుని ఉడాయించటం వల్ల ప్రభుత్వ ఖజానాకు వేలకోట్ల నష్టాన్ని కలిగించింది.

రాజా కేటాయించిన 2-జీ లైసెన్సుల్ని భారత కాంట్రాక్టుల చట్టం సెక్షన్ 23కింద వెంటనే రద్దుచేయాలి. అవినీతితో జరిగిన కాంట్రాక్ట్ ఆ చట్టం ప్రకారం రద్దవుతుంది. స్పెక్ట్రం లైసెన్సులు తీసుకున్న వారికి వాటిని వినియోగించుకున్న కాలానికి మినహాయించి మిగిలిన లైసెన్సు ఫీజును ప్రభుత్వం తిరిగి చెల్లించవచ్చు. 'ట్రాయ్' (టెలికాం రెగ్యులేటరీ అథారిటీ)తో చర్చించి పారదర్శకంగా అర్హత ప్రమాణాలను నిర్ణయించి అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్‌ను ప్రభుత్వం ఆహ్వానించాలి.

ప్రభుత్వం కేటాయించిన ప్రకృతి వనరుల నుంచి కార్పొరేట్లు గుత్తాధిపత్యం ద్వారా లేక ప్రపంచ ఆర్థిక వాతావరణం వల్ల అనూహ్య లాభాలను (విండ్‌ఫాల్ ప్రాఫిట్స్) ఆర్జించినప్పుడు ఆ అనూహ్య లాభాలపై కఠిన పన్ను విధించేలా రెండో చట్టాన్ని తేవాలి. కొన్ని బ్రిటీషు కంపెనీలు ఉత్తర సముద్రంలో చమురును కనుగొని, చమురు ధరలు ఆకాశాన్నంటినప్పుడు బ్రిటీషు ప్రభుత్వం 1977లో అటువంటి చట్టాన్ని అమలు చేసింది. 2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని అడ్డదారుల్లో తెచ్చుకుని, వాటిని కొన్ని వారాల్లోనే వేలకోట్ల అదనపు ధరకు అమ్ముకున్న కంపెనీలన్నీ విండ్‌ఫాల్ ప్రాఫిట్స్ పన్ను పరిధిలోకి వస్తాయి.

అదేసమయంలో, అమెరికాలోని తప్పుడు క్లెయిమ్‌ల చట్టం తరహాలో మరో చట్టాన్ని కూడా మనదేశంలో తేవాల్సిన సమయం ఆసన్నమైంది. స్వతంత్ర ప్రతిపత్తి, స్థామర్థ్యంగల అథారిటీ నిర్ణయించిన విధానంలో అక్రమాలు/వక్రీకరణ/ఉల్లంఘన చేయటం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లితే, నష్టానికి మూడు నుంచి ఐదురెట్లు సమానంగా సివిల్ పెనాల్టీని దోషి చెల్లించాల్సుంటుంది. అమెరికా ప్రభుత్వం ఆ చట్టం ద్వారా 10బిలియన్ డాలర్లను వసూలు చేసింది.

"రాజా అందించిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని అవినీతిని నియంత్రించేందుకు నిర్దిష్ట వ్యవస్థీకృత ఏర్పాట్లను చేసుకుందాం" అవినీతిని నిరోధిస్తే భారతదేశ జీడీపీ ఒక్కసారిగా 2శాతంపైకి ఎగబాకుతుంది.

**2-జీ స్పెక్ట్రం కుంభకోణంపై మూడు డిమాండ్లతో ప్రధాని కార్యాలయాన్ని హోరెత్తించండి - వినూత్న పోరుకు యువత, విద్యార్థులకు జయప్రకాష్ నారాయణ్ పిలుపు**

HYDERABAD
01.12.2010

Dear Prime Minister,
It is time we put an end to corruption.
Please
- Cancel the 2G Spectrum allocation.
- Get our money back, and
- Punish the corrupt by creating a strong, independent anti-corruption commission.

Yours truly,
XXXXXX

ప్రధానమంత్రి గారూ! '2-జీ స్పెక్ట్రం కేటాయింపుల్ని వెంటనే రద్దు చేయండి, ప్రభుత్వ ఖజానాకు జరిగిన అతి భారీ నష్టాన్ని డబ్బును వెనక్కి రప్పించండి, అవినీతి నిర్మూలనకు బలమైన అవినీతి వ్యతిరేక కమిషన్ ఏర్పాటు చేయండి" అనే మూడు డిమాండ్లను ఇంగ్లీషులో రాసి ప్రధానమంత్రి కార్యాలయానికి (పీఎంవో)కు పోస్టుకార్డులు, ఈ-మెయిళ్లు, ఫ్యాక్సులు, రూ. 1 మనియార్డర్లతో హోరెత్తించండని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఒక ప్రభుత్వ విభాగంలో ఏడాది కాలంలో ప్రపంచ చరిత్రలోనే అతి భారీ కుంభకోణం 2-జీ స్పెక్ట్రంలో జరిగితే ఆ డబ్బును ఎలా వెనక్కితేవాలి, అలాంటి అవినీతి ఇక జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, దేశాన్ని ఎలా రక్షించాలి అని కాకుండా రాజకీయ ప్రయోజనాల కోణంలో ప్రధాన పార్టీలు చర్చిస్తున్నాయి. జేపీసీ (సంయుక్త పార్లమెంటరీ కమిటీ) వేయటం వంటి పైపై విషయాల మీద డిమాండ్లు చేస్తున్నాయి. అవినీతి కళంకిత రాజాను తొలగించాలంటే, అక్రమాలకు పాల్పడ్డ కర్ణాటక ముఖ్యమంత్రి యడ్యూరప్పను దించాలి. కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ వంటి జుగుప్సాకరమైన స్థాయిలో బురదజల్లుకుంటున్నాయి తప్ప ప్రజాధనాన్ని రక్షించి సద్వినియోగం చేసే ప్రయత్నం చేయటం లేదు. ఎవరు పదవిలో ఉన్నారు, ఎవరు దిగిపోతున్నారు అనే

చర్చలతో అధికారం చుట్టూ తిరిగే అలాంటి పార్టీలను నమ్ముకోకుండా తమ భవిష్యత్తును దెబ్బతీస్తున్న అవినీతి నుంచి యువత తమను తాము కాపాడుకునేందుకు పార్టీలకు అతీతంగా నడుంబిగించాలి.

"ప్రధాని కార్యాలయానికి మూడు డిమాండ్లు పంపాల్సిన చిరునామా: భారత ప్రధానమంత్రి, పి.ఎం.వో బిల్డింగ్, ఆర్.నెం. 148 బి, సౌత్ బ్లాక్, న్యూఢిల్లీ- 110 001. ఫ్యాక్స్ నెంబర్లు: 011- 23019545, 23016857. ఈ-మెయిల్ అడ్రస్: manmohan@sansad.nic.in. లోక్‌సత్తా పార్టీ వెబ్‌సైట్, పార్టీ ఏర్పాటు చేసిన killcorruption.org లో కూడా వివరాలు ఉన్నాయి. killcorruption@hotmail.com కు కూడా మెయిల్ చేయవచ్చు". దేశంలో అవినీతి పోవాలనుకుంటే ఈ మాత్రం బాధ్యతను అందరూ తీసుకోవాలి.

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం, 2 జీ స్కాంలో రూ.1,76,000 కోట్ల నష్టం ప్రభుత్వ ఖజానాకు వాటిల్లింది. ఆ డబ్బుతో దేశంలో 50లక్షల పాఠశాల తరగతి గదుల్ని, 80లక్షల ఆసుపత్రి పడకల్ని 2కోట్ల నాణ్యమైన ఇళ్లను నిర్మించగలిగేవారు.

రాత్రికి రాత్రి ఉడాయించే కొన్ని ఎంపిక చేసుకున్న కంపెనీల కోసం రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు తప్పుడు, అక్రమ, అవినీతి మార్గాలతో ప్రభుత్వ ఖజానాను పట్టపగలే దోపిడీ చేశారు. రతన్ టాటా, ముఖేష్ అంబానీ కూడా ఇవ్వలేని రీతిలో కేవలం 40 నిమిషాల వ్యవధిలో రూ.1600కోట్ల బ్యాంకర్ల గ్యారంటీని కోరితే ఆ అనామక కంపెనీలు ఇచ్చాయంటే ముందుగానే అంతా వారికి తెలిసి సిద్ధమైనట్టు స్పష్టమవుతుంది. అవినీతిమయమైన ఆ లైసెన్సుల్ని రద్దు చేయటం ద్వారా, అప్పనంగా వచ్చిన లాభాల మీద విండ్‌ఫాల్ పన్ను విధించటం ద్వారా, అవినీతి ఒప్పందాలు రద్దయి తాము తీవ్రంగా నష్టపోతామనే బలమైన సంకేతాన్ని స్పెక్ట్రం, గనులు వంటి విలువైన, పరిమితమైన ప్రకృతి వనరులను పొందిన కార్పొరేట్ సంస్థలకు పంపాలి.

2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని రద్దు చేయాలని కోరుతూ దేశంలో అత్యంత విశ్వసనీయత కలిగిన కొందరు వ్యక్తులతో కలిసి లోక్‌సత్తా నవంబర్ 29న సుప్రీంకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేస్తుంది. అవినీతికి వ్యతిరేకంగా జాతీయ ప్రచారోద్యమం పేరుతో పోస్టర్‌ను, 2-జీ స్పెక్ట్రంపై కరపత్రాన్ని ఆవిష్కరించారు.

నవంబర్ 26 నుంచి అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం డిసెంబర్ 9 వరకు అవినీతి వ్యతిరేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 26వ తేదీన ప్రధానమంత్రికి స్వయంగా జయప్రకాష్ నారాయణ్ మూడు డిమాండ్లతో రూ.1 మనియార్డర్‌ను పంపారు. డిసెంబర్ 9న విశాఖపట్నంలో జరిగే అవినీతి వ్యతిరేక వాక్, బహిరంగ సభలో జేపీ పాల్గొంటారు. ★

## 'విద్యార్థి సత్తా' రాష్ట్ర అధ్యక్షునిగా పి.శివాజీ రాజు



లోక్‌సత్తా పార్టీ తన అనుబంధ విద్యార్థి విభాగం 'విద్యార్థి సత్తా'ను సంస్థాగతంగా బలోపేతం చేసే క్రమంలో భాగంగా పి. శివాజీరాజును విద్యార్థి సత్తా రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తూపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.వి.వి.ఎస్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సత్తా ఏర్పాటుకు, కార్యకలాపాల నిర్వహణకు నిర్దిష్ట ప్రణాళికతో శివాజీ తక్షణం తన కార్యాచరణను ప్రారంభిస్తారని వర్మ పేర్కొన్నారు.

"విద్యార్థుల తక్షణ సమస్యలపై పోరాడటంతోపాటు రాజకీయాలకు దూరంగా ఉన్న విద్యార్థులను స్వాతంత్ర్యోద్యమ కాలంలోలాగా మంచి రాజకీయంవైపు మళ్లించి అవినీతిరహిత వ్యవస్థను నిర్మించే దిశగా విద్యార్థి సత్తా కృషి చేస్తుంది. ఇందుకు విద్యార్థులంతా కలిసిరావలసిందిగా ఆహ్వానిస్తున్నాం" అని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో శివాజీరాజు (ఫోన్: 99852 33334) పేర్కొన్నారు.

## యువసత్తా గ్రేటర్ విభాగం అధ్యక్షునిగా దోసపాటి రాము



లోక్‌సత్తా పార్టీ అనుబంధ 'యువసత్తా' గ్రేటర్ హైదరాబాద్ విభాగం అధ్యక్షునిగా దోసపాటి రాము నియమితులైనారు. లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన రాష్ట్ర యువసత్తా ప్రాంతీయ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్, యువసత్తా సలహాదారు డా॥ పాండురంగారావు ఈ సమావేశానికి హాజరై తమ సూచనల్ని అందించారు. యువజన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లటంలో, పార్టీని సంస్థాగతంగా విస్తరించటంలో సేవలు అందించన దోసపాటి రాము (ఫోన్: 90009 98877) పేరును గ్రేటర్ హైదరాబాద్ యువసత్తా అధ్యక్ష పదవికి ప్రతిపాదించగా అందరూ ఆమోదం తెలపటంతో నియామక ఉత్తర్వులు జారీ చేసారు. అవినీతికి వ్యతిరేకంగా లోక్‌సత్తా పార్టీ చేపట్టిన బహుముఖ పోరాటాన్ని బలోపేతం చేసే దిశగా యువసత్తా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుంది.

# రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యం

## ఎ.ఐ.సి.సి లో కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల ప్రహసనం

**- డి.వి.వి.యస్. వర్మ**

నవంబరు 2వ తేదిన ఢిల్లీలో తల్కొతొరాస్టేడియంలో ఎంతో అట్టహాసంగా ప్రారంభమైన ఎ.ఐ.సి.సి.సమావేశం ఒక ప్రహసనంగా ముగిసింది. దేశవ్యాపితంగా ప్రతినిధులొచ్చారు. ఎన్నికలు జరగలేదన్న కారణంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ప్రతినిధుల స్థాయి ఇవ్వలేదు ఓటింగ్ హక్కులేదు. కేవలం ఆహ్వానితులు మాత్రమే అన్నారు. ఇదంతా చూస్తే ఈ సమావేశంలో ఎన్నికలు జరుగుతాయన్న భ్రమ కల్పించారు. ఓటు హక్కు లేనందుకు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందం నిరాశకు గురైనట్లు అంతకు ముందు కొన్ని వార్తలొచ్చాయి. జాతీయ రాష్ట్రస్థాయి పత్రికలు రెండు మూడు రోజుల పాటు వర్కింగ్ కమిటీ ఎన్నికల మీద ఊహాగానాలని, ఆశావహులు చేస్తున్న పైరవీల మీద పుంఖాను పుంఖాలుగా వార్తలొచ్చాయి.

జరగాలి. ఈ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించి నిర్వహించాలి. షెడ్యూలు ప్రకటన చేస్తుండగానే స్టేడియం దద్దరిల్లేలా ఎన్నికలు అక్కర్లేదని వారిని కూడా అధ్యక్షులే నామినేట్ చెయ్యాలని సభ్యులు నినాదాలు చేశారట. ఇలా సభ్యుల కోరిక మేరకు మిగిలిన 12 మందిని నామినేట్ చేసే అధికారాన్ని అధినేత్రికి దఖలు పర్చినట్లు ప్రకటించారు.

ఒక దేశాన్ని పాలిస్తున్న అతి పెద్ద పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం తంతు ఇలా సాగింది. మరో పక్క రాహుల్ గాంధీ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడడం మీద విరుచుకు పడుతున్నారు. యువజన కాంగ్రెస్‌కు అంతర్గత ఎన్నికల నిర్వహణకు కె.జె.రావు గారి సారథ్యంలో ఒక ఎన్నికల కమిటీని ప్రకటించి నిర్వహింప చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. సాక్షాత్తు భావినేత రాహుల్



ఇంతటి ఏఐసిసి సమావేశానికి దేశం గొడవలు పట్టలేదు. ప్రజా సమస్యల మీద తీర్మానాలు లేవు. అవినీతి మీద మాటా మంతీలేదు. ప్రతినిధుల ప్రసంగాలు లేవు. అంతా 2 గంటలలో ముగిసిపోయింది. పట్టుమని పదిమంది ప్రతినిధులు కూడా మాట్లాడలేదు. మాట్లాడిన ముగ్గురు నలుగురు ప్రతినిధులు అధినేత్రి భజన చేశారు తప్ప మరో ఊసు ఎత్తలేదు. మొత్తం మీద ఎ.ఐ.సి.సి సంస్థాగత ఎన్నికల వ్యవహారం ఒక ప్రయివేటు కంపెనీ జనరల్‌బాడీలా సాగిపోయింది.

**కాంగ్రెస్ మార్కు ఎన్నికలు :** నామినేషన్ల ఘట్టంలోనే సోనియా గాంధీకి పోటీ లేకుండా పోయింది. సోనియా ఎన్నికను ఆమోదించే లాంఛనం కోసం ఈ సమావేశం ఏర్పాటైనట్టు స్పష్టం అయింది. పోతే ఈ సమావేశంలోనే వర్కింగ్ కమిటీ ఎన్నికలు జరగాలి. మొత్తం సభ్యులు 24 మంది. అందులో 12 మందిని అధ్యక్షులే నామినేట్ చేసుకుంటారు. ఇక మిగిలిన 12 మందికి ఎన్నిక

గాంధీ సమక్షంలో ప్రధాన కార్యదర్శిగా ఆయన సారథ్యం వహిస్తున్న పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం చూస్తే మాటలకీ చేతలకీ వున్న అగాధం కనిపిస్తుంది.

ఇది ఒక్క కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. మొత్తం సంప్రదాయ పార్టీలన్నీ ఇదే బాటలో వున్నాయి. పోతే మార్గాలు కాస్త తేడా తప్ప సారాంశం ఒక్కటే.

**బి.జె.పి. అధ్యక్షుని ఎన్నిక :** కొంతకాలం క్రితం బి.జె.పి. అధ్యక్షుని ఎన్నికలు జరిగాయి. ఈ పార్టీకి ఇంకా కుటుంబ వారసత్వం వంటపట్టలేదు. కాని ఈ పార్టీ అధ్యక్షుల ఎన్నిక ఎప్పుడూ నిగూఢ రహస్యమే. ఈ పార్టీకి ఒక రిమోట్ కంట్రోల్ వుంది. ఆర్.ఎస్.ఎస్. ఆమోద ముద్రపడిన తర్వాతే వారి అసలు ఎన్నికల తంతు ప్రారంభం అవుతుంది.

ఈసారి అధ్యక్ష ఎన్నికల మీద చాలా రోజులు మల్లగుల్లాలు

పడ్డారు. నాయకత్వంలో ఏకీభావం లేకపోవడంతో ఆ చర్చ కాస్త రచ్చకెక్కింది చివరికి ఆర్.ఎస్.ఎస్. రంగ ప్రవేశం చేసింది. గడ్కారీ అధ్యక్షుడుగా ఎన్నికవుతారని ఆ పార్టీలో ఏ ఒక్కరూ ఊహించలేదు. దేశంలో ఏ ఒక్కరూ భావించలేదు. అంతిమంగా ఆర్.ఎస్.ఎస్. ఆదేశించింది. బి.జె.పి. జాతీయకార్యవర్గం ఆమోదించింది. ఆ పార్టీకి ప్రమేయం లేకుండానే ఎన్నిక జరిగే పద్ధతి ఈసారి నగ్నంగా బైటపడింది.

**వామ పక్షాలు :** దేశంలోని కమ్యూనిస్టు పార్టీలు క్రమం తప్పకుండా మహాసభలు నిర్వహిస్తాయి. అన్ని స్థాయిలలోనూ వీటిని సాగిస్తారు. అక్కడ చర్చలూ, అడపాదడపా ఓటింగులూ జరుగుతాయి. కాని ఫలితాలలో మాత్రం తేడా రాదు. ఇక్కడ కూడా వారసత్వ రాజకీయం లేదుగాని అధినాయకత్వానిదే తుది తీర్పుగా ఎన్నికలు సాగుతాయి.

ఈ పార్టీల అధినాయకత్వానికి కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రం ఒక సాధనం. అలాగే పానల్ ఎన్నికల వ్యవస్థ, ప్రతినిధులలో పలు రూపాలలో వచ్చి చేరే అధిష్టానం ప్రతినిధులు ఈ మార్గాలన్నీ ఆ పార్టీల ఎన్నికల వ్యవస్థని వక్రీకరిస్తాయి. ఏదో పెద్ద ఉపద్రవం వస్తే గానీ అధినాయకత్వం గీత దాటిన వారు ఎన్నిక కావడం అసాధ్యం అవుతుంది.

**ప్రాంతీయ పార్టీలు :** ప్రాంతీయ పార్టీలన్ని దాదాపుగా ఏకవ్యక్తి చుట్టూ లేదా కుటుంబం చుట్టూ ఏర్పడిన పార్టీలుగా వున్నాయి. ఈ పార్టీలకు కర్త, కర్మ, క్రియ అన్ని వారే. ఇలాంటి పార్టీలకు నిబంధనావళి తప్పనిసరి గనుక అక్కడ ఎన్నికలు కేవలం ఒక లాంఛనం, ఒక తంతు తప్ప వేరుగా వుండే అవకాశం లేదు. ఇలాంటి పార్టీలలో ప్రజాస్వామ్య బద్ధంగా నాయకత్వంలో మార్పులు అసంభవం ఈ పార్టీల అధినాయకత్వం నిరంకుశత్వాన్ని భరించలేని వాళ్ళు బయటకు పోతారు. లేదా వేరు కుంపట్లు పెట్టుకుంటారు. అధినాయకుల తర్వాత వారి కుటుంబసభ్యులే ఆ పార్టీలకీ రాజకీయ వారసులౌతారు. శివసేనా, డి.ఎమ్.కె. తదితర పార్టీలలో ఇలాంటి పరిణామాలను మనం చూస్తున్నాం.

**యాదృచ్ఛికం కాదు :** మొత్తం మీద మన దేశంలో రాజకీయ వ్యవస్థలకి అంతర్గత ప్రజాస్వామ్యం పూర్తిగా కొరవడింది. సంస్థాగత ఎన్నికలు పార్టీలో ప్రజాస్వామ్యానికి ఒక కొలబద్ద మాత్రమే. పార్టీ నిత్యవ్యవహారాలలో వివిధ స్థాయిలలో స్వేచ్ఛగా చర్చలు జరగడం, సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం మెజారిటీ సభ్యుల నిర్ణయాలకు మైనారిటీలు కట్టుబడి వుండడం వంటి మౌలిక అంశాలు పూర్తిగా అంతరిస్తున్నాయి.

రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యం కొరవడం ఒక యాదృచ్ఛిక పరిణామం కాదు. రాజకీయం సమాజహితం నుండి స్వప్రయోజనానికి సాధనంగా మార్పు చెందిన ఫలితం ఇది. సమాజహితం కోసం చేసే రాజకీయంలో సిద్ధాంత పునాది వుంటుంది. విధానాల బలం వుంటుంది. వీటికి అనుగుణమైన విలువలు వుంటాయి. అలాంటి ప్రాతిపదిక మీద ఏర్పడిన పార్టీలలో సమాజహితం కోసం ఆరాటపడేవారు సభ్యులవుతారు. స్వప్రయోజనం కంటే సమాజహితం మిన్నగా భావించేవారు స్వచ్ఛందంగా ఒక పార్టీ గొడుగు కింద సమీకృతం అవుతారు ఇలాంటి సభ్యుల ఉమ్మడి కార్యకలాపాలకు వేదికగా పార్టీలు రూపుదిద్దుకుంటాయి. అలాంటి వేదికలో అంతర్గత ప్రజాస్వామ్యం తప్పనిసరి అవుతుంది. వాళ్ళు కలిసి వుండడానికి, విధానపరమైన, సిద్ధాంతపరమైన చర్చలకు అది అనివార్యం అవుతుంది. నాయకత్వ మార్పులూ, ఎన్నికలూ ఒక సహజ పరిణామంగా, ఒక సంస్కృతిగా వికసిస్తాయి.

సమాజహితం నుండి రాజకీయం దూరమైనప్పుడు, అధికారమే రాజకీయానికి ఏకైక లక్ష్యం అయినప్పుడు, రాజకీయం వ్యాపారంగా అవినీతి నిలయంగా మారినప్పుడు రాజకీయ పార్టీలు ముఠాల రూపాన్ని సంతరించుకుంటాయి. అధికారవేట, పదవులవేట, అవినీతి పంట రాజకీయమైతే దానికి అంతర్గత ప్రజాస్వామ్యంతో అవసరం వుండదు. గెలిపించే నాయకుడు, అనుసరించే ముఠాలు ఉంటే సరిపోతుంది. నాయకుడు గెలిపించలేడని తెలిసినప్పుడు– పదవుల పంపకంలో లాభాల పంపిణీలలో వాటాలు కుదరనప్పుడు ఈ పార్టీలు బద్దలవుతాయి. కొత్త పార్టీలుగా అవతరిస్తాయి లేదా మరో పార్టీలో ముఠాలుగా పాగా వేస్తాయి. అందుచేత దేశంలో పార్టీలలో ప్రజాస్వామ్యం అంతరించడానికీ కారణం రాజకీయాలలో వచ్చిన మార్పుకు ప్రతిరూపం మాత్రమే. ఇదే కొనసాగితే పార్టీల వ్యవస్థ పూర్తిగా ఒక ప్రయివేటు ఎస్టేటు అవుతుంది. స్వప్రయోజన రాజకీయానికి ఆటపట్టులవుతాయి. అవినీతికి కేంద్రాలవుతాయి. ★

## పారామెడికల్ సిబ్బంది డిమాండ్లకు లోక్‌సత్తా మద్దతు

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలో దాదాపు పదేళ్ల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బంది అందరినీ సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని, 2005 పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని తాము చేస్తున్న ఆందోళనకు మద్దతివ్వాలని ఎ.పి పబ్లిక్‌హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు ఎస్. నాగరాజు, శ్రీనివాస్, గిరిబాబు తదితరులతో కూడిన బృందం లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్‌ను పార్టీ ప్రధాన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించింది.

వారికి జేపీ మద్దతును ప్రకటిస్తూ... అందరికీ నాణ్యమైన ఆరోగ్యాన్ని అందించే విధానాలను పటిష్టంగా అమలుచేయాల్సిన తరుణంలో అందులో భాగమైన సిబ్బంది బాగోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు గర్హనీయమని, పారామెడికల్ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పూర్తిగా సమర్థిస్తున్నామని చెప్పారు.

# ప్రపంచ అవినీతి వ్యతిరేక దినం

**- దిట్టకవి వెంకటరమణ**

**ప్రతి సంవత్సరం డిసెంబరు 9వ తారీఖున అవి 'నీతి' వ్యతిరేక దినంగా ఐక్యరాజ్య సమితి యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుని నీతిగా ప్రవర్తించేవారు చాలా అరుదేమో? కేవలం డిసెంబరు 9 మాత్రమే కాదు, సంవత్సరంలో 365 రోజులూ మన దేశంలో 'నీతి' వ్యతిరేక దినాలు అని అనటంలో ఏమాత్రం అతిశయోక్తి కాదేమో. కారణం నేటి పరిస్థితుల్లో అవినీతి ఒక అలవాటుగా, సంస్కృతిగా మారుతోందనే సంకేతాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు నిరాశావాదంతోనో, నిస్పృహతోనో చేసేవి మాత్రం కాదు. భవిష్యత్తు పై బెంగతో వ్యవస్థ మరియు వ్యక్తులు మారాలి, మారతారు అనే ఆశావహ దృక్పథంతో పరిస్థితి తీవ్రతను, పరిష్కారాన్ని చూపించే ప్రయత్నమే ఈ వ్యాసం.**

పౌరుల అవసరాల కోసం, సౌకర్యం కోసం సుఖజీవనం కోసం ఏర్పరచుకునే వ్యవస్థలు ఈ రోజు ఆ పేరులకి పెద్ద గుదిబండగా మారాయి. రాజకీయ పాలనా, న్యాయవ్యవస్థల్లో అవినీతి అభివృద్ధికి ఆటంకంగా మారి ప్రజల సంక్షేమానికి తూట్లు పొడుస్తోంది.

ఏదైనా రాజ్యంలో ప్రధాన వ్యవస్థ రాజకీయ వ్యవస్థ. మనదేశంలో రాజకీయ వ్యవస్థ ఈ రోజు పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయి, విలువలకు తిలోదకాలు ఇచ్చి దిశానిర్దేశం లేక గాఢాంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. నేటి సమాజంలో రాజకీయ నాయకులకు లభించే అతి తక్కువ గౌరవమర్యాదలు వాటికి సంకేతం. అయినా మన రాజకీయ నాయకులు నిస్సిగ్గుగా నిర్లజ్జగా అవినీతిలో మునిగితేలుతున్నారు. అది ఏ స్థాయికి చేరిందంటే, నియంత్రించడానికి సాధ్యం కానంత స్థాయికి సామాన్య పౌరుల అవగాహన మరియు పరిజ్ఞానానికి మించిన మోతాదులో చేరుకుంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన కామన్‌వెల్త్ గేమ్స్ నిర్వహణలో జరిగిన అవినీతి, ఆదర్శహౌసింగ్ సొసైటీ అవినీతి భాగోతం, 2 జి స్పెక్ట్రమ్ కుంభకోణం కొన్ని వేల, లక్షల కోట్ల రూపాయలకు చెందినవి.

ఇక అధికారగణం విషయానికొస్తే రాజకీయ నాయకులకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో ఉద్యోగుల నుండి ఉన్నత స్థాయిలో విధానాల రూపకల్పన చేసే అధికారుల వరకు ఈ జాడ్యం కనిపిస్తుంది. ప్రభుత్వ యంత్రాంగంలో కొన్ని శాఖల విషయానికొస్తే ఈ అవినీతి మరింత తీవ్రంగా కనిపిస్తుంది.

మనదేశంలో న్యాయ వ్యవస్థ కూడా అవినీతి కళంకం నుండి తప్పించుకోలేకపోతుంది. కిందిస్థాయి కోర్టుల్లో ఈ అవినీతి బాహాటంగా కనిపిస్తుంది. చిన్న వ్యాజ్యాల దగ్గర నుండి అతి కీలకమైన వ్యాజ్యాల వరకు అవినీతి ప్రభావం స్పష్టంగా కనబడుతోంది. మనదేశంలో అత్యున్నత న్యాయస్థానం యొక్క ప్రస్తుత మరియు మాజీ న్యాయమూర్తుల పై మాజీ న్యాయశాఖామంత్రి చేసిన అవినీతి ఆరోపణలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతాయి.

అత్యంత దిగ్భ్రాంతిని కలిగించే విషయమేమంటే, భద్రతా దళాల విభాగంలో కూడా ఈ అవినీతి ఛాయలు బయటపడుతున్నాయి. భద్రతాదళాల ఉన్నతాధికారులు తమకు లభించిన అధికారాలను దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడిన సందర్భాలు చోటు చేసుకున్నాయి. కుంభకోణంలో పలువురు మాజీ అధికారుల పేర్లు గుప్పుమన్నాయి.

గత దశాబ్దంన్నర కాలంలో మనదేశంలో కమ్యూనికేషన్ వ్యవస్థ బాగా అభివృద్ధి చెందింది. అతి తక్కువ సమయంలో భావప్రసారం జరుగుతోంది. ఈ మధ్యకాలం వరకు మీడియాపై ప్రజలకు ఒక గొప్ప నమ్మకం ఉండేది. కానీ దురదృష్టవశాత్తు సామాజిక బాధ్యతను నెత్తికెత్తుకున్న మీడియా కూడా అవినీతిలో పాలుపంచుకోవటం, అవినీతిమయం కావటం చాలా విచారకరం.

ప్రస్తుత సమాజంలో అవినీతి అన్ని వ్యవస్థల్లో ఈ రీతిలో హెచ్చుమీరిపోతోంది. ఈ రంగాలను/వ్యవస్థలను తిడుతూ కూర్చుంటే అవినీతి అంతం జరగదు. పౌరసమాజంలో కొంత మంది చైతన్యవంతులైన వ్యక్తులు, సంస్థలు ఆ అవినీతికి వ్యతిరేకంగా అనేక చట్టాలు రూపకల్పన చేయడంలో తీవ్రంగా కృషి చేశారు, చేస్తున్నారు. వారి కృషి అభినందనీయం. అవినీతికి వ్యతిరేకంగా చట్టాల కోసం పోరాడుతున్న సంస్కరణవాదులు గమనించాల్సిన అంశమేమిటంటే కేవలం చట్టాల ద్వారా అవినీతి అంతం పూర్తిగా జరగదు. ఉదాహరణకు సమాచార హక్కు చట్టం. ఈ సమాచార హక్కు చట్టం అనేది ప్రతి పౌరుడి చేతిలో ఒక గొప్ప ఆయుధం. ప్రభుత్వరంగంలో ఉన్న అవినీతి జాడలు తెలుసుకునే ఒక అద్భుతమైన పరికరం. సమాజంలో చైతన్యవంతులైన కొందరు వ్యక్తులు ఈ సమాచారహక్కు చట్టం ద్వారా కుప్పలు తెప్పలుగా పేరుకుపోయిన అవినీతిని బయటపెట్టే ప్రయత్నంలో వారి ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. మరి కొంత మంది భౌతిక దాడులకు, భయభ్రాంతులకు గురికాబడుతున్నారు. అవినీతికి వ్యతిరేకంగా చేసిన చట్టాలే వాటిని ప్రయోగిస్తున్న

చైతన్యవంతులైన పౌరుల పట్ల మృతుపాశాలుగా మారుతున్నాయి.

దీనికి కారణం ఏమిటి? లోపభూయిష్టమైన సంస్కరణలు. సంస్కరణలు అనేవి వ్యవస్థ చెట్టు అనే మొక్క 'వేళ్ళ' నుంచే మొదలు పెట్టాలి. చెట్టుకొమ్మలను ఎంత సంస్కరించాలని చూసినా పద్ద ప్రయోజనం ఉండదు. అంటే ఒక అద్భుతమైన వ్యవస్థను తయారు చేసినా, వ్యవస్థను నడిపే వ్యక్తి సంస్కరింపబడినంత కాలం పెద్దగా ఆశించినంత మార్పు కనబడదు. నాయకులు కేవలం కంటి తుడుపు చర్యకోసం చట్టాలు చేయవచ్చు. కానీ, ఆ చట్టాలను అమలుపరిచే స్ఫూర్తిని వ్యక్తుల్లో నింపనంత వరకూ అది వృధా శ్రమే అవుతుంది.

అవినీతి వ్యవస్థలో ఉందా? లేక వ్యక్తుల్లో ఉందా? అంటే ఖచ్చితంగా చెప్పటం కష్టం. ఎందుకంటే అవినీతిలో కూరుకుపోయిన కొన్ని వ్యవస్థల్లో కూడా నీతికి కట్టుబడి, విలువలు పాటిస్తున్న అద్భుతమైన వ్యక్తులు ఉన్నారు. అలాగే, అద్భుతమైన వ్యవస్థలను సృష్టించినప్పటికీ కొందరు అవినీతిపరులైన వ్యక్తులు వాటిని నాశనం చేస్తున్నారు.

కాబట్టి సంస్కరణ అనేది వ్యవస్థాపరంగానూ, సమాజంలో వ్యక్తుల్లోనూ జరగాలి. అవినీతికి వ్యతిరేకంగా వ్యవస్థాపరమైన సంస్కరణలు తీసుకురావవడానికి ప్రయత్నిస్తూనే వ్యక్తుల్లో మార్పునకు కూడా కృషి చేయాలి.

చివరిగా, అవినీతిపై జరుగుతున్న యుద్ధం కేవలం రాజకీయపరమైన అంశంగానో, న్యాయపరమైన అంశంగానో మాత్రమే గాక సామాజిక అంశంగా మారిన నాడే పూర్తిసాయి విజయం లభిస్తుంది. సమాజంలో పౌరులకు నీతి, అవినీతి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారి నిత్యజీవితంలో నీతిగా మసులుకుంటూ, అవినీతిపై పోరాడే మానసిక స్థైర్యాన్ని కల్పించిన నాడు అవినీతి అంతం జరుగుతుంది. అవినీతికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రయత్నాలు తమ అభివృద్ధి కోసమేనని, తమ బంగారు భవిష్యత్తు కోసమేనని సామాన్య ప్రజలకు తెలియచెప్పి వారిని కూడా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయటం ద్వారా మాత్రమే అవినీతిని రూపుమాపడం అనే బృహత్తర లక్ష్యాన్ని సాధించగలం. ★

# లోక్‌సత్తా పార్టీ

**గౌరవనీయులైన ఎగ్జిక్యూటివ్ సభ్యులకు**
**శుభాభినందనములు**

నవతరానికి మంచి రాజకీయాన్ని అందించాలనే ధృఢసంకల్పంతో, రాజకీయ ప్రక్షాళన, ప్రజాహిత రాజకీయాలనే లక్ష్యంగా గత నాలుగు సంవత్సరాలుగా అవిరామంగా జనబలంతో ముందుకు సాగుతున్న లోక్‌సత్తా పార్టీలో క్రియాశీలక సభ్యుడిగా చేరిన మీకు నా ప్రత్యేక ధన్యవాదాలు. మీ సామాజిక స్పృహ, మంచి మార్పుపట్ల మీరు కనపర్చిన శ్రద్ధ, విశ్వాసం, లోక్‌సత్తా పార్టీని మరింత బలోపేతం చేసి తద్వారా మున్ముందు సుపరిపాలనకు నాంది పలుకుతున్నది.

"ప్రజాస్వామ్యంలో ప్రజలేప్రభువులు" అనే సిద్ధాంతంతో శ్రీకారం చుట్టిన మన ఈ ప్రజా ఉద్యమం ఇప్పటికే ఎన్నో విజయాలను సాధించింది. కుల,మత, వర్గ, ప్రాంత విభేదాలకు అతీతంగా సామాన్య ప్రజానీక సంక్షేమం, విద్య, ఆరోగ్యం, సత్వరన్యాయం, ఉపాధి మొదలైన మౌలికావసరాలుపై నిరంతరర పోరాటం జరుపుతున్నది.

ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి దారితీసేవిధంగా చేపట్టిన అవినీతి నిరోధక బిల్లు, గ్రామ న్యాయాలయాలు, జిల్లా ప్రభుత్వాలు, స్థానిక సంస్థలకు అధికారాలు, నిధుల వికేంద్రీకరణ మొదలైనవి మన ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు రాచబాటలు.

ఇది ఒక సుదీర్ఘ ప్రయాణం. ఓ మరో స్వతంత్ర్యసమరం. ఈ పోరాటంలో మీలాంటి వారి సాహచర్యంతో విజయాన్ని సాధించటం సులభసాధ్యమనే విశ్వాసంతో ముందుకు వెళ్తున్నాము.

మీరు మన పార్టీలో ఎగ్జిక్యూటివ్ సభ్యత్వం తీసుకొని సంవత్సరం గడుస్తున్నది కాబట్టి మీ సభ్యత్వాన్ని పొడిగించుకోవాలని మా మనవి. మీ ఆర్థిక స్థోమత పరిమితిస్తే లోక్‌సత్తా పార్టీలో జీవితకాల సభ్యులుగా చేరి పార్టీ పటిష్ఠతకు ఆశయాలకు, చేయూతనివ్వండి. మీ ఈ తోడ్పాటు వలన పార్టీ చేపట్టే కార్యక్రమాలు మరియు పార్టీ యొక్క సిద్దాంతములు మరింతగా ప్రజలలోకి తీసుకొని వెళ్ళడానికి సహాయం చేస్తుంది. మీ విలువైన సభ్యత్వాన్ని పొడిగించి జీవితకాల సభ్యులుగా చేరి ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని ఆకాంక్షిస్తూ.

**ధన్యవాదములతో.......**

భవదీయుడు

**(డా॥జయప్రకాష్ నారాయణ్)**

లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు

# సర్వజన సత్తా

**యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీ, మరియు ఇ.బి.సి.ల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక చైతన్య వేదిక**

లోక్‌సత్తా పార్టీ ప్రత్యక్ష అనుబంధ శాఖ సర్వజనసత్తా రానున్న సంవత్సర కాలంలో భావజాల వ్యాప్తికి, నాయకత్వాన్ని పెంపొందించుటకు యస్.సి, యస్.టి, బి.సి మైనారిటీల ప్రజల వద్దకు తీసుకెళ్ళాలనీ, నిర్ణయించింది. సర్వజనసత్తా ప్రారంభం నాటి నుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాలలో సుమారు 45 రోజులు పర్యటించి ఆయా సామాజిక వర్గాలతో సమావేశాలు నిర్వహించి లోక్‌సత్తా పార్టీ - సర్వజన విధానాన్ని, ఆవశ్యకతను, 60 ఏళ్ళ భారత రాజ్యాంగం - ప్రభుత్వం పాలనలో వారి స్థితిగతులపై సదస్సులు నిర్వహించి చైతన్య పరచిన సంగతి మనందరికీ తెలిసినదే. అదే విధంగా పార్టీ మ్యానుఫెస్టో తయారీలో యస్.సి, యస్.టి, బి.సి మైనారిటీల సామాజిక న్యాయం, సమానత్వం, సాధికారత, సంక్షేమం వంటి అంశాలలో లోతైన అధ్యయనం ప్రారంభించింది. కుల నిర్మూలనకు, పేదరిక నిర్మూలనకు పార్టీ నిబంధనావళిలో అనుసరించిన పద్ధతులలో ప్రజా సంక్షేమం కోసం వాస్తవాలకు దగ్గరగా, ఇతర రాజకీయ పార్టీల మ్యానుఫెస్టోలకు భిన్నంగా రూపొందించుటకు ఒక అధ్యయన కమిటీ ఏర్పడి కృషి చేస్తున్నది.

ఇటీవల కాలంలో, షెడ్యూల్డు కులాల వర్గీకరణ పై శాస్త్రీయ ప్రజాస్వామిక పద్ధతిలో ఎబిసిడి గ్రూపులుగా చేయాలనే కోరికను బలపరుస్తూ జేపీ, డివివియస్ వర్మ ఎమ్ఆర్‌పియస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగల సమక్షంలో ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల, తెగల కమిషన్‌ను తక్షణమే నియమించి వారిపై జరుగుతున్న అన్ని రకాల అత్యాచారాలను నివారించాలని, కమిషన్ నియమించాలని గవర్నర్ శ్రీ నరసింహన్, ముఖ్యమంత్రి శ్రీ రోశయ్యలకు వినతి పత్రాలు సమర్పించడమైనది.

భవిష్యత్తు కార్యక్రమాలలో భాగంగా సర్వజన సత్తా సాంఘికోద్యమాలను, రాజకీయోద్యమాలను, భారత రాజ్యాంగంలోని అంశాలే ఎజెండా, లక్ష్యాలుగా పెట్టుకొని పనిచేస్తుంది. దీనికి సర్వజనసత్తా దీర్ఘకాలిక లక్ష్యాలతో కూడిన ఒక బుక్‌లెట్‌ను త్వరలో మన పార్టీ ముద్రించి అందజేయడం జరుగుతోంది. పార్టీ అనుబంధ శాఖగా భావజాలానికి, విధి, విధానాలకు, ప్రోటోకాల్ వంటి అంశాలలో ఖచ్చితంగా కలసి పనిచేస్తుంది. అలాగే దేశం, రాష్ట్రంలోని భావ సారుప్యత కలిగిన పార్టీలతో, సామాజిక కార్యకర్తలతో కలసి పనిచేస్తుంది. వాటి సమన్వయానికి కృషి చేస్తుంది.

రానున్న సంవత్సర కాలంలో నాలుగు విడతలుగా యస్.సి, యస్.టి, బి.సి మైనారిటీ సామాజిక వర్గాల ప్రధాన సమస్యలపై, నాయకత్వ పెంపుదలకు పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాలు యూనిట్‌గా సూక్ష్మస్థాయిలో పనిచేస్తుంది.

లోక్‌సత్తా పార్టీ అనుబంధ శాఖ సర్వజన సత్తా విధి విధానాలను, భావజాలాన్ని, గ్రామీణ ప్రజల వద్దకు తీసుకెళ్ళడానికి తద్వారా గ్రామస్థాయిలో నాయకత్వాన్ని పెంపొందించుటకు ఎస్.సి. ఎస్.టి, బి.సి, మైనారిటీ వర్గాల ప్రజల్లో పార్టీ పట్ల, జేపీ నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసాన్ని కల్గించుటకు, గ్రామీణ ప్రాంతాలలో ప్రధానమైన సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు చూపించుటకు ఒక చైతన్యం కల్గించడానికి మొదటి విడత కార్యక్రమాన్ని రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలోని మూడు జిల్లాలు అయిన చిత్తూరు, తూర్పుగోదావరి, నిజామాబాద్ పరిధిలో వరుసగా పూతలపట్టు, రంపచోడవరం, తాడ్వాయి మండలాల పరిధిలోని గ్రామాలలో పనిచేస్తుంది. అలాగే సభ్యత్వ నమోదు, కమిటీల నియామకం, శిక్షణ. పదవీ బాధ్యతలు అప్పగించడం జరుగుతోంది.

**పని విధానం**

- గ్రామంలోని ఎస్.సి. ఎస్.టి. బి.సి, మైనారిటీ వర్గాల ప్రజలను కలుసుకోవడం
- గ్రామంలోని పెద్దలను గ్రామ అభివృద్ధికి, మంచి రాజకీయాలు చేసే వారిని కలిసి పార్టీ గురించి చెప్పడం
- పాఠశాలలోని ఉపాధ్యాయులను కలవడం, విద్యార్థులతో మమేకంకావడం.

గ్రామంలోని విద్యావంతులైన ఆయా సామాజిక వర్గాల యువతీయువతలను కలిసి రాజకీయం యొక్క ఆవశ్యకత గురించి వివరించి, తమవంతు సహకారాన్ని, ఆలోచనలను, మంచి నాయకత్వాన్ని పెంపొందించవలసిన అవసరతను బాధ్యతను తెలియజేయడం.

- అన్ని గ్రామాలను సందర్శించిన తరువాత మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం / గ్రామ కమిటీల ఎంపిక / జిల్లా / నియోజకవర్గ ఇంచార్జులు, అధ్యక్ష కార్యదర్శులను అప్పగించుట.
- తదనంతరం శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించడం.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1000 మంది సుశిక్షితులైన కార్యకర్తలను తయారుచేసి వారికి కావలసిన శిక్షణ ఇస్తుంది. ఆ తరువాత కమిటీలను ఏర్పరచుకుంటుంది. సర్వజన సత్తా జిల్లా / నియోజక వర్గ/మండల/ గ్రామ స్థాయిలలో అందరితో కలసి అనుసరించవలసిన విధానం, కార్యక్రమాల రూపకల్పన, నిధులు సమీకరణ వంటి అంశాలలో ప్రజాస్వామిక పద్ధతిలో చర్చించిన నిర్ణయాలు ఆమోదం పొందిన తర్వాతనే కార్యాచరణకు పూనుకుంటుంది. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతుంది. (2010 సెప్టెంబరు 18, 19 తేదీలలో జరిగిన రాష్ట్ర కార్యవర్గం ఆమోదించిన మార్గదర్శకాలు - అనుబంధ శాఖలు సర్క్యులర్లు, సాహిత్యంలో పొందుపరచబడినది.)

**కార్యక్రమ షెడ్యూలు వివరాలు**

18 నవంబరు నుండి 27 నవంబరు 2010 - పూతలపట్టు మండలం చిత్తూరు జిల్లా

తేదీల వివరాలు తరువాత తెలియజేయడును - రంపచోడవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

తేదీల వివరాలు తరువాత తెలియజేయడును - తాడ్వాయి మండలం నిజామాబాద్ జిల్లా




**కార్యక్రమంలో పాల్గొనే సర్వజన సత్తా రాష్ట్ర నాయకులు**

ఈద చెన్నయ్య రాష్ట్ర కన్వీనరు - హైదరాబాద్ కో కన్వీనర్లు - పి.వి. రావు - హైదరాబాద్, పి. హనుమంత రావు - హైదరాబాద్, సి. వినోద్ యాదవ్ - హైదరాబాద్, మహమ్మద్ రఫీ అహ్మద్ - ప్రకాశం, వంటిపాక యాదగిరి - నల్గొండ కె.వీ.కృష్ణయ్య - నెల్లూరు, సుధాకర బాబు - తూర్పుగోదావరి, యమ్. బాలన్న దొర - విశాఖపట్నం

**అడ్వయిజరీ కమిటీ**

అనుమోలు రాఘవయ్య హైకోర్టు అడ్వకేటు ( గుంటూరు), వై. రమాదేవి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి (హైదరాబాదు), కె. ఓంకార్ రాష్ట్ర కార్యదర్శి (కర్నూలు), డా॥ పి.ఆర్. రావ్ యువసత్తా, మహిళాసత్తా సలహాదారు (హైదరాబాదు), కె. విజయలక్ష్మి మహిళాసత్తా (కడప), ఆర్. ఝాన్సీలక్ష్మి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (విశాఖ), జూపల్లి సత్యనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు (ఖమ్మం)

పైన ప్రస్తావించిన సర్వజన సత్తా విధి విధానాలు, భవిష్యత్తు కార్యక్రమాలు, నిర్వహించడానికి పార్టీ అన్ని స్థాయిల్లోని నాయకులు తమ తమ సమయాన్ని కేటాయించి కార్యక్రమానికి విజయవంతం చేయాలని మేము సవినయంగా కోరుచున్నాము. ★

**ఈద చెన్నయ్య,** రాష్ట్ర కన్వీనర్

**పి.వి. రావు,** కో-కన్వీనర్

మిగిలినవారి కంటే మెరుగైన పాలనను అందించే పార్టీకి ప్రజలు తిరిగి అధికారాన్ని కట్టబెడతారని ఇప్పుడు బీహార్ తీర్పు, ఇంతకుముందు గుజరాత్, ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ ఫలితాలు రుజువు చేశాయి. ఇది స్వాగతించదగ్గ పరిణామం.

## గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ ఎస్. ఆనందరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి

# 1983 ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టానికి ప్రతిపాదించిన సవరణలు

(ఆంగ్ల ప్రతికి స్వేచ్ఛానువాదం)

హారిక

***అవినీతికి పగ్గం వేసేందుకు రాష్ట్రంలో అమలులో ఉన్న ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టాన్ని బలోపేతం చేసేందుకు ప్రస్తుత గౌరవనీయ మాజీ లోకాయుక్త జస్టిస్ రామానుజం, ప్రస్తుత లోకాయుక్త జస్టిస్ ఎస్. ఆనంద్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఈ క్రింది సవరణలు ప్రతిపాదించారు. వీటిని ఆమోదించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది.***

**సవరణ 1**

(2వ అధ్యాయంలో ఉపఅధ్యాయం 2 ఆఆ చేర్చుట వల్ల సవరణ)

" 'ఫిర్యాదు' అనగా ఒక వ్యక్తి అవినీతి ప్రభుత్వం వల్ల అయుక్తమైన కష్టాలు, అన్యాయం భరించానని వేయు దావా."

**వివరణ :** మంచి పాలనకు త్వరితగతిని, చౌకైన నష్టపరిహార వ్యవస్థ కలిగి ఉండుట అత్యావశ్యకము. ఇది 1809లోనే స్కాండినేవియన్ దేశాల్లో– ముఖ్యంగా స్వీడన్‌లో – వారు లోకాపాల్ సంస్థ స్థాపించినపుడే గుర్తించబడినది. మన దేశంలో పరిపాలనా సంస్కరణ కమిషన్ 1966లో తన మధ్యంతర నివేదికను సమర్పించినపుడు దాని ఆధారంగా 1983లో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త శాసనములు చేయబడినవి. కానీ ఈ చట్టములో అవినీతి వలన ఎదురయ్యే నష్టపరిహార విషయములో చాలా లోటుపాట్లు ఉన్నవి.

చట్టపు 7వ అధ్యాయంలో (పీఠికతో కూర్చి చదివినపుడు), పాలనా కార్యకలాపాల పై పరిశోధనకు లోకాయుక్త, ఉపలోకాయుక్తకు అధికారం ఇచ్చిననూ, 9వ అధ్యాయంలో అవివేక ప్రభుత్వం లేదా నీతిలేని ప్రభుత్వం వలన జరిగిన అన్యాయం గురించి చేసే ఫిర్యాదు గూర్చి గానీ, 12వ అధ్యాయంలో ఫిర్యాదుకు నష్టం భర్తీ చేసే నివేదిక సమర్పణ గురించి గానీ చెప్పబడలేదు.

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త (నేరపరిశోధనా) సూత్రాలలో 5(6)వ సూత్రంలో నష్టపరిహారాన్ని గూర్చి చెప్పబడిననూ, అది చట్టబద్ధమైన నిబంధనలు లేక పోవడం వల్ల తగినది కాదు. కాబట్టి ఇచ్చట ప్రతిపాదించబడిన 1,2,8,10,11 మరియు 12 సవరణలు దీన్ని పూరించుటకు ఉద్దేశించబడినవి.

**సవరణ 2** :

ఉపఅధ్యాయం 2 ఆఆ తరువాత ఉప అధ్యాయం 2 ఆఆఆ చేర్చుట :

"అవినీతి పాలన' అనగా పాలనా ప్రకార్యము అమలులో జరిగిన చర్య లేదా పాలనా ప్రకార్యపు అమలు వలన కలిగిన ఫలితము ఎట్టిదనిన

(1) ఆ చర్య లేదా ప్రకార్యము లేదా ఆ చర్యకు కారణములు అకారణ, అన్యాయ, దౌర్జన్య, అహేతుక లేదా విచక్షణ చూపు చర్య లేదా

(2) ఆ చర్య తీసుకొనుటలో మన:పూర్వక అశ్రద్ధ లేదా అకారణ ఆలస్యము ఉండుట.

**సవరణ 3**

అధ్యాయం 2ఏ ప్రస్తుతం ఉన్నది

'అధికారి' అనగా ప్రజాసేవకై నియమింపబడిన లేదా ఆం.ప్ర.రాష్ట్ర వ్యవహార సంబంధిత ఉద్యోగములో ఉన్న వ్యక్తి ఆ ఉద్యోగి కనీస వేతనం రూ॥7400, అంతకన్నా తక్కువైనచో ఇది వర్తించదు.

ప్రతిపాదించినది

' అధికారి' అనగా ఆం.ప్ర. రాష్ట్ర వ్యవహార సంబంధింత ప్రజాసేవకై నియమింపబడిన వ్యక్తి

వివరణ : ప్రస్తుతం ఉన్న అధ్యాయంలో కనీస వేతనం రూ॥7400. అంతకన్నా తక్కువ వచ్చే ఉద్యోగంలో ఉన్న వ్యక్తి లోకాయుక్త సంస్థ పరిధిలోకి రారన్న వేతన నిరోధాజ్ఞ ఏర్పాటు ఉన్నది. దీని వలన ఆర్డివో, డీఎస్పీ, పోలీసు ఇన్స్పెక్టర్, ఎమ్మార్వో, మండలాభివృద్ధి అధికారి వంటి స్థాయి ఉద్యోగులు దీని పరిధి నుండి మినహాయించబడ్డారు.

"జె.పాపారావు, సీనియర్ స్టెనో, ఛీఫ్ ఇంజనీర్ ఆఫీసు – ప్రతిగా ఆం.ప్ర ప్రభుత్వం మరియు ఇతరులు (2004(2) ఎఎల్‌టి 663 డివిజన్ బెంచ్) విషయములో వెలువరించిన తీర్పు (కానీ, రూ॥1150, అంతకన్నా తక్కువ కనీస వేతన స్కేలు కలిగిన స్థాయి ఉద్యోగులకు ఇది వర్తించదు) వలన అధ్యాయం 2ఏ లో చెప్పబడినది చట్టవిరుద్ధము అందువల్ల సవరణ అవసరం.

**సవరణ 4**

**అధ్యాయం 2(ఒ) :** అధ్యాయం2 ఒ (4)(1) ఆం.ప్ర పంచాయతి రాజ్ చట్టం (1994) (13వ శాసనం) లో జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు మండల పరిషత్ అధ్యక్షుడు నియమింపబడి ఉన్నారు.

(4)(1) ఆం.ప్ర పంచాయితి రాజ్ చట్టం (1994) (13వ శాసనం)లో /వలన జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షుడు మరియు సభ్యుడి నియమింపబడి ఉన్నారు.

(2) సంబంధిత చట్టం వల్ల/చేత తాత్కాలికముగా మున్సిపల్ కార్పొరేషన్ యొక్క మేయర్ అధికారములో నియమింపబడి ఉన్నాడు.

(2) సంబంధిత చట్టం వల్ల / చేత తాత్కాలికముగా మున్సిపల్ కార్పొరేషన్ యొక్క మేయర్ మరియు కార్పొరేటర్లు అధికారములో నియమింపబడి ఉన్నారు.

(3) ఆం.ప్ర. పురపాలక సంఘాల చట్టం 1965 (6వ శాసనం, 1965) వలన పురపాలక సంఘం అధ్యక్షుడు నియమింపబడి ఉండెను (2వ, 3వ స్థాయి పురపాలక సంఘాల్లో తప్ప) ( ) తీసివేయవలసినది.

(3) ఆం.ప్ర. పురపాలక సంఘాల చట్టం 1965 (6వ శాసనం, 1965) వలన పురపాలక సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సభ్యులు నియమింపబడి ఉన్నారు.

**అధ్యాయం 2 ఒ(వి) (2) :** ఆం.ప్ర. రాష్ట్ర ప్రభుత్వం స్వంతమైన లేదా నియంత్రించే మరియు రాష్ట్ర చట్టం వలన/చేత ఏర్పాటై చట్ట బద్ధ సంస్థ లేక పాలన వర్గం మరియు ప్రభుత్వం సమయానుకూలముగా వార్తా పత్రికల్లో ప్రకటించు ఆర్థిక ఆసక్తి కలిగిన ఏ ఇతర మండలి లేదా వర్గం.

(2) ఆం.ప్ర. రాష్ట్ర ప్రభుత్వం స్వంతమైన/ నియత్రించే మరియు ఏదేని రాష్ట్ర/ కేంద్ర చట్టం వలన / చేత ఏర్పాటైన చట్ట బద్ధ సంస్థ / పాలక వర్గం మరియు ప్రభుత్వం సమయానుకూలముగా వార్తా పత్రికల్లో ప్రకటించు ఆర్థికాసక్తి కలిగిన ఏ ఇతర మండలి లేదా వర్గం.

(5) ఆం.ప్ర. సహకార సంఘాల చట్టం 1964 క్రింద నమోదైన లేదా నమోదైనదని ఎంచబడిన కార్యాచరణ ప్రదేశం రాష్ట్ర మంతటా లేదా ఒక జిల్లాకు తగ్గకుండా ఉన్న భాగపు విస్తీర్ణానికి పరిమితమైన ఏదేని ఒక సహకార సంఘం.

(5) ఆ.ప్ర.సహకార సంఘాల చట్టం, 1964 క్రింద నమోదైన లేదా నమోదైన దని ఎంచబడిన, కార్యాచరణ ప్రదేశం రాష్ట్ర మంతటా లేక రాష్ట్ర భాగంలో ఉన్న ఏదేని ఒక సహకార సంఘం

**వివరణ :** ఈ నిబంధన 2007 1వ శాసనం వల్ల సవరించబడిననూ, ఎందువలనో 'కేంద్ర చట్టం' అనుపదాలు అధ్యాయం 2డి(వి)(2)లో చేర్చబడలేదు. ఎన్నో పాలక వర్గాలు, చట్ట బద్ధ సంస్థలూ కేంద్ర చట్టం వలన/ చేత రాష్ట్రంలో వ్యవహరిస్తున్నవి. అవి రాష్ట్ర ప్రభుత్వంచే నియంత్రింపబడుచున్ననూ, అకారణముగా, ఈ సంస్థ పరిధిలోంచి మినహాయింపబడినవి. ఎన్నో ఫిర్యాదులు, అభియోగాలు వస్తున్నప్పటికీ, ఈ సంస్థ అధికార పరిధిలో లేనందు వలన అవి తిప్పివేయబడుచున్నవి.

**సవరణ 5**

(3వ అధ్యాయమునకు ఉపఅధ్యాయం 4 చేర్చుట వలన సవరణ)

3వ అధ్యాయంలో ఉప అధ్యాయం 3 తర్వాత ఉపఅధ్యాయం4 : "లోకాయుక్త లేదా ఉపలోకాయుక్తలో ఉద్యోగి మరణం, రాజీనామా, పదవీ విరమణ లేదా తీసివేత వలన ఏర్పడిన ఖాళీ, వీలైనంత తొందరగా ఇంకా, ఆ ఖాళీ ఏర్పడిన తేదీ నుండి మూడు నెలలలోపు ఎట్టి పరిస్థితిలో పూరింపబడాలి."

**వివరణ :** లోకాయుక్త/ ఉపలోకాయుక్తలో ఏర్పడిన ఖాళీ వెంటనే పూరించనట్లైతే, ఆ సంస్థ విశ్వసనీయత, ప్రామాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది. అందువల్ల ఈ సవరణ అవసరం.

**సవరణ 6**

(5వ అధ్యాయమునకు ఉప అధ్యాయం 6 చేర్చుట వలన సవరణ) రాష్ట్ర ఏకీకృత నిధిలోంచి మాత్రమే లోకాయుక్త, ఉపలోకాయుక్త సభ్యుల జీతభత్యాలకు కావల్సిన ఖర్చులు, మరియు లోకాయుక్త/ ఉపలోకాయుక్త పాలనా ఖర్చులు (సభ్యుల జీతభత్యాలు, పెన్షన్లు అన్నీ కలుపుకుని) వాడవలసి ఉండాలి.

**వివరణ :** లోకాయుక్త సంస్థ ఏర్పాటు చేయబడిన ముఖ్య కారణము మంచి పాలనను వృద్ధి చేయటం. ఆ చట్ట పీఠిక వలన ఇది అర్థమవుతున్నది. ఈ చట్ట యోచన లోకాయుక్త శాసన సభా ప్రతినిధే తప్ప ఏ ప్రభుత్వ శాఖకూ చెందినది కాదని తెలుపుతున్నది. లోకాయుక్త అనుననది ప్రభుత్వపు అన్ని విభాగాల్లోను తీసుకోబడే పాలనా చర్యల గురించి వాకబు చేయవలసింది. కావున, లోకాయుక్త సంస్థ సర్వస్వతంత్రంగా మరియు ఏ ప్రభుత్వ విభాగానికీ చెందినిదై ఉండాలి. ఆ స్వతంత్రతను కాపాడేందుకు లోకాయుక్తలో పనిచేసే ఉద్యోగులు కూడా ప్రభుత్వ విభాగాలచే నియంత్రింపబడకూడదు. అందుకనే తన ధన అవసరాలకోసం ఈ సంస్థ ప్రభుత్వ శాఖలపై ఆధారపడకూడదు. అందుకని ఈ సంస్థకయ్యే ఖర్చులు రాష్ట్ర ఏకీకృత నిధిలో నుంచే కేటాయింపబడాలి.

**ఇతర రాష్ట్ర చట్టాల్లో**

కర్ణాటక లోకాయుక్త చట్టం 1984 5వ అధ్యాయంలో ఉపఅధ్యాయం 5 కేరళ లోకాయుక్త చట్టం 1999 5వ అధ్యాయంలో ఉపఅధ్యాయం, ఉత్తర ప్రదేశ్ లోకా/ఉపలోకాయుక్త చట్టం 1975 20-అ అధ్యాయం, పంజాబ్ లోకపాల్ చట్టం 1996 17వ అధ్యాయంలోను ఈ విషయం చెప్పబడిందని గమనించవలెను.

**సవరణ 7**

అధ్యాయం 8(2) లోకాయుక్త గానీ, ఉపలోకాయుక్తగానీ ఏదైనా ఒక నేరారోపణ చేయబడిన చర్య జరిగిన ఆరు సంవత్సరాల తరువాత ఇక ఆ ఆరోపణ గురించి ఎటువంటి ఫిర్యాదునూ దర్యాప్తు చేయదు. (ఆరు సంవత్సరాల తర్వాత ఫిర్యాదు చేస్తే)

అధ్యాయం 8(2) లోకాయుక్త గానీ ఉపలోకాయుక్తగానీ ఏదైనా ఒక నేరారోపణ చేయబడిన చర్య జరిగిన ఆరు సంవత్సరాల తర్వాత చేసిన ఫిర్యాదును లేదా అరోపించబడిన చర్య ఫిర్యాదికి తెలిసిన సంవత్సరకాలం తరువాత ఈ రెంటిలో ఏది ఆలస్యముగా జరుగునో, ఆకాలం తరువాత దర్యాప్తు చేయదు.

**సవరణ 8**

**అధ్యాయం 9 - ఫిర్యాదుల గురించిన నిబంధన :** ఈ చట్ట నిబంధనలను అనుసరించి ఏ చర్య గురించైనా ఆరోపణ చేస్తూ ఈ చట్టం వర్తించే ఏ వ్యక్తి అయినా లోకాయుక్త/ఉపలోకాయుక్తకు ఫిర్యాదు చేయవచ్చును.

ఈ చట్ట నిబంధనలను అనుసరించి ఏ చర్య గురించైనా ఆరోపిస్తూ లేదా నష్టపరిహారం కోరుతూ ఏ వ్యక్తి అయినా లోకాయుక్తకు దావా/ ఫిర్యాదు చేయవచ్చును.

**సవరవణ 9**

10వ అధ్యాయానికి అధ్యాయం 10 ఆ చేర్చుట వల్ల సవరణ

10వ అధ్యాయం - సోదా చేయుటకు ఆజ్ఞాపత్రం జారీ చేయుట వంటివి

1. ఒక వ్యక్తి వద్ద ఉన్నవి అన్న సమాచారం తెలిసిన మీదట

లోకాయుక్త/ ఉపలోకాయుక్త

ఆ) ఈ చట్టము కింద ఆ వ్యక్తికి సమన్లు లేదా విచారణ పత్రం పంపించినా/ పంపించాలనుకున్నా/ పంపించే అవకాశం ఉన్నా, అతను ఆ ఆస్తికి సంబంధించిన పత్రాలు, వస్తువులు విచారణకు గానీ, ఆ తరువాత సంభవించే ఎటువంటి చర్యకు గానీ ఆటంకం కలిగించుట, జోక్యమురి చేసుకొనుట చేయరాదు.

ఇ) అతనిచే జరుపబడే ఏ విచారణ అయినా ముందు సాధారణ సోదా/ తనిఖీ తరువాతే జరుగునని, సెర్చ్ వారంట్ ద్వారా అతను తన క్రింది స్థాయి అధికారిని గానీ లేదా లోకాయుక్తలో ఏవరైనా అధికారిని గానీ లేదా సెక్షన్ 14లో చెప్పబడిన వ్యక్తి లేదా మంత్రాంగము గానీ లేదా 11వ అధ్యాయం 2వ ఉపఅధ్యాయం ఉపవాక్యం (ఉ) వల్ల నియమింపబడిన కమిషనర్‌కు గానీ అధికారం ఇవ్వవచ్చును. ఈ క్రింది నియమాలకు కట్టుబడి :

(1) వివాదస్పద ఆస్తి లేదా పత్రములు పెట్టబడినవన్న అనుమానం కలిగిన ఇల్లు లేదా ప్రదేశంలోకి వెళ్ళి వెతుకుటకు,

(2) ఆ ప్రదేశపు తాళం చెవులు లేని యెడల తలుపు, డబ్బా, పెట్టె, లాకర్, ఇనప్పెట్టె బీరువా వంటి వాటి తాళం బద్దలు కొట్టేందుకు

(3) వెతుకులాటలో దొరికిన ఆస్తి లేదా పత్రములను చిక్కించుకొనుట లేదా ముద్ర వేయుటకు

(4) ఆస్తి / పత్రముల నకలు/ కొంతభాగం ఎత్తి వ్రాయుట కొరకు వాటి మీద గుర్తులు పెట్టుటకు

(5) అటువంటి ఆస్తి / పత్రముల జాబితా తయారు చేయుటకు అధికారం ఇవ్వవచ్చును.

2. అపరాధ విధాన స్మృతి 1973లో విచారణ, చేజిక్కించుకొనుటకు సంబంధించిన నిబంధనలు కొన్ని మాటలు మార్చినంత, 1వ ఉపఅధ్యాయంలోని వెదుకులాటలకు వర్తించును.

3. అపరాధ విదాన స్మృతి 1973 లోని 93వ అధ్యాయం ప్రకారం 1వ ఉప అధ్యాయంలో చెప్పబడిన వారంట్ (ఆజ్ఞాపత్రం) అన్ని ఉద్దేశ్యములకూ కోర్టు వారంటునకు సమానము.

**వివరణ :** ప్రస్తుత చట్టం లోకాయుక్త/ ఉపలోకాయుక్తకు విచారణ, వెదుకులాట, చేజిక్కించుకొనుటకు ఆజ్ఞాపత్రాలు జారీ చేసే అధికారం ఇచ్చుట లేదు. ఇందుమూలముగా సత్వర చర్యలు తీసుకొని నేరారోపణ చేయబడిన ప్రభుత్వోద్యోగిని నేరస్థుడిగా నిరూపించే ఆస్తులు/ పత్రాలు అవగతం చేసుకోవడం కష్టతరమౌతున్నది. ఆజ్ఞాపత్రాలు జారీ చేసే అధికారం లోకాయుక్త/ ఉపలోకాయుక్తకు ఇచ్చినప్పుడు మాత్రమే సత్ఫలితం ఉంటుంది. కర్ణాటకలోకాయుక్త చట్టంలో 10వ అధ్యాయం కింద లోకాయుక్త/ ఉపలోకాయుక్తకు ఇటువంటి అధికారాలు ఇవ్వబడినవని గమనించాలి.

**సవరణ 10**

(10వ అధ్యాయానికి అధ్యాయం 10 ఆ చేర్చుట వలన సవరణ)

అధ్యాయం 10 ఆ తనిఖీ చేసే అధికారం

ఈ చట్టం కింద పేర్కొనబడిన ఏ ఆరోపణ/ ఫిర్యాదు యొక్క ప్రాథమిక రుజువు లేదా దర్యాప్తు కొరకై అధ్యాయం2 ఉపవాక్యం ఒలో (4) నుండి (5) వల్ల, లోకాయుక్త/ ఉపలోకాయుక్తకి/ లేదా వానిచే అధికారమివ్వబడిన ఎవరైన అధికారికి ఏ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాన్నైనా, స్థానిక అధిష్టానం, పాలకవర్గం, ప్రభుత్వ వ్యాపార అస్థిత్వము, సంఘం, విశ్వవిద్యాలయంలో తనిఖీ చేయుటకు అధికారం ఉన్నది.

**వివరణ :** ఈ నూతన నిబంధన నిష్పాక్షికంగా, సముచితంగా నేరపరిశోధన గావించేందుకు, అక్కడికక్కడే సాక్ష్యాధారాలు సేకరించుటకు చెప్పించమని ప్రతిపాదన.

**సవరణ 11**

(11వ అధ్యాయమునకు అధ్యాయాలు 11 అ, 11ఆ చేర్చుట వల్ల సవరణ)

**అధ్యాయం 11 అ** : ఏ కారణముచేతనైననూ ఈ చట్టము క్రింద లోకాయుక్త/ ఉపలోకాయుక్తకు ప్రాథమిక దర్యాప్తు/ తనిఖీ జరుపునపుడు మొదట ఏర్పడిన అభిప్రాయం వలన ఆరోపణ/ ఫిర్యాదు (మొత్తం లేదా కొంత మేరకు) నిరూపించబడవచ్చు అన్న అనుమానం కలిగినట్లైతే కార్యాచరణ నిరాటంకముగా జరిపించుటకు, ఆరోపించబడిన చర్య లేదా నిర్ణయము చట్టప్రకారం అమలు పరుచుటకు లేదా అతను చెప్పిన షరతులు, నిబంధనల ప్రకారం ఇటువంటి ఆవశ్య/నిరోధక చర్యలు తీసుకొమ్మని తాత్కాలిక వ్రాతప్రతి లేదా నోటి మాటగా ఆ అధికారికి చెప్పుటకు అధికారం ఉన్నది.

**అధ్యాయం 11 ఆ :** 1. ఫిర్యాదికి అన్యాయం జరిగిందనికానీ, అకారణ ప్రభుత్వ కలాపాల చర్య/ నిర్ణయాల వల్ల ఫిర్యాదికి అన్యాయం జరిగిందని కానీ, అకారణంగా అతను కష్టాలనెదుక్కొవలసి వచ్చిందని కానీ ప్రాథమిక దర్యాప్తు/ తనిఖీలో లోకాయుక్త/ఉపలోకాయుక్త నమ్మినట్లైతే సంబంధిత అధికారి ఫిర్యాదికి తాత్కాలిక ఉపశమనం కలుగచేయమని కూడా చెప్పవచ్చు.

2. ప్రాథమిక దర్యాప్తు/ తనిఖీలో లోకాయుక్త/ ఉపలోకాయుక్త ఈ చట్టము వలన ఎప్పుడైననూ సంబంధిత అధికారికి నేరారోపణ చేయబడ్డ ప్రభుత్వాధికారిపై చట్టబద్ధంగా అవసరమైన చర్య తీసుకొమ్మని సిఫారసు చేస్తూ మధ్యంతర నివేదిక పంపవచ్చు. ఇది

1. నేరారోపణ చేయబడ్డ ప్రభుత్వాధికారి ప్రభుత్వ ఆస్తినీ/ప్రభుత్వ ఆదాయాన్ని వ్యర్థ పరచకుండా/ నష్టపరచరకుండా కాపాడేందుకు.

2. నేరారోపణ చేయబడ్డ ప్రభుత్వాధికారి మరిన్ని దుష్ప్రవర్తనా పూరిత చర్యలకు పాల్పడకుండా ఆపేందుకు

3. ప్రజాశక్తిని దృష్టిలో ఉంచుకొని

**వివరణ:** ప్రస్తుత చట్టంలో తాత్కాలిక/ మధ్యంతర నివేదికలు, తగువిషయములలో అత్యవసరంగా ఆజ్ఞలు జారీ చేయుటకు నిబంధనలు లేవు. అటువంటి అధికారం లేని ఎడల, చట్టపు ఉద్దేశ్యము మొత్తంగా సాధించబడదు. అందువలన ఈ సవరణలు అవసరం.

**సవరణ 12**

12వ అధ్యాయానికి అధ్యాయం 12(4-అ), 12(4-ఆ) చేర్చుట వలన సవరణలు

**అధ్యాయం 12 (4-అ)** : ఫిర్యాదు చేయబడిన చర్యపై తనిఖీ పూర్తయిన తరువాత ఫిర్యాదికి అన్యాయం జరిగిందని/ ఆకారణ కష్టాలు వచ్చాయని లోకాయుక్తా/ ఉపలోకాయుక్త సంతృప్తి చెందినట్లైతే, లోకాయుక్త/ ఉపలోకాయుక్త సంబంధింత అధికారికి నివేదికలో చెప్పిన సమయం ప్రకారం ఆ అన్యాయము/ కష్టాల పరిహారం/ నివృత్తి చేయబడాలని సిఫార్సు/ వ్రాతప్రతి నివేదిక పంపవచ్చు.

**అధ్యాయం 12(4-ఆ):**పై అధ్యాయంలో చెప్పబడిన నివేదిక అందుకున్న అధికారి, అందులో చెప్పబడిన సమయం / ఆ సమయం తర్వాత 2 నెలలలోపు లోకా/ఉపలోకాయుక్తకు ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకున్నాడో తెలియజేయవలసి ఉంటుంది.

**సవరణ 13**

(13వ అధ్యాయం తర్వాత 13-అ చేర్చుట వల్ల సవరణ)

ఆదాయ బాకీ వసూళ్ళపై ఖర్చులు విధించుట : 13-అ

ఏదైనా అభియోగం ద్రోహచింతన గలిగినదీ,సంకటమైనదీ లేదా అబద్ధమని తేలినచో లోకాయుక్త/ ఉపలోకాయుక్త ఫిర్యాదిపై తగు ఖర్చులు విధించవచ్చు మరియు ఊరికే ఉన్నందుకు, ప్రతిస్పందన లేనందుకు ప్రతివాదిపై కూడా ఖర్చులు విధించవచ్చును. ఇవి లోకాయుక్త బాకీల క్రింద రాబట్టు కుంటుంది. అలాగే కొన్ని సార్లు ఫిర్యాదికి ఖర్చులు తానే చెల్లించవచ్చు.

**వివరణ :** అర్జీ పెట్టుకున్న వాడు నిజంగా బాధితుడు కాడు లేదా ప్రజాసక్తి కోసం న్యాయపోరాటం చెయ్యడు. కాబట్టి అటువంటి అబద్ధపు/ సంకటపు దావాలను అరికట్టేందుకు ఫిర్యాదిపై ఖర్చులు బనాయించే అధికారం లోకాయుక్తకు ఉండటం సమంజసం. 1973 బీహార్ లోకాయుక్త చట్టంలో 12-అ అధ్యాయంలో ఇటువంటి నిబంధన చేర్చబడింది.

**సవరణ 14**

**అధ్యాయం 14-3 :** (1) రాష్ట్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వ సమ్మతి కలిగిన కేంద్ర ప్రభుత్వపు ఎవరైనా అధికారి లేదా నేర పరిశోధనా యంత్రాంగము లేదా

(1) రాష్ట్ర ప్రభుత్వపు అధికారి లేదా నేరపరిశోధనా యంత్రాంగము

(2) ఎవరైనా వ్యక్తి లేక యంత్రాంగము

(2) కేంద్ర ప్రభుత్వ అనుకూలిత అధికారి లేదా నేరపరిశోధనా యంత్రాంగము

(3) ఎవరైనా వ్యక్తి లేక యంత్రాంగము

**సవరణ 15**

**(ర16వ అధ్యాయానికి 16-అ చేర్చుట వల్ల సవరణ)**

16-అ ధిక్కారము కింద శిక్షించే అధికారం

1. హైకోర్టు లాగానే లోకాయుక్త / ఉపలోకాయుక్త స్వయం ధిక్కారము జరిగితే తన చట్ట సమ్మతమైన పరిధిలో శక్తులు, అధికారాలు కలిగి ఉండి వ్యవహరించాలి. దీని కోసం 1971 కోర్టు ధిక్కార చట్టంలో క్రింద చెప్పబడిన మార్పులతో అవే నిబంధనలు వర్తిస్తాయి.

(1) హైకోర్టు ప్రసక్తి వచ్చినప్పుడల్లా అది లోకాయుక్త/ ఉపలోకాయుక్తగా అన్వయించుకోవాలి.

(2) ఈ చట్టంలోని అధ్యాయం 18, 19వ అధ్యాయంలో ఉపఅధ్యాయాలు 2,3 లోకా/ఉపలోకయుక్తకు వర్తించవు.

(3) ఈ చట్టంలోని 19వ అధ్యాయంలో 1వ ఉప అధ్యాయంలో కేంద్ర పాలిత ప్రాంతపు న్యాయాధికారి ప్రసక్తి వచ్చినప్పుడు అది లోకా/ఉపలోకాయుక్తగా అన్వయించుకోవాలి.

2. కోర్టు ధిక్కార చట్టం పరిధిలో లోకా/ఉపలోకాయుక్త న్యాయస్థానంగా పరిగణించబడుతుంది.

**వివరణ :** ఈ సవరణ లోకా/ఉపలోకాయుక్తల హోదా మరియు అధికారాన్ని సంరక్షించుటకై ప్రతిపాదించబడినది. లోకాయుక్తకు హైకోర్టు ఛీఫ్ జస్టిస్, ఉపలోకాయుక్తకు, హైకోర్టు న్యాయమూర్తి స్థాయిలు ఇవ్వబడ్డాయి.

1984 కర్ణాటక లోకాయుక్త చట్టం అధ్యాయం 17-అ లో
1983 హిమాచల్ ప్రదేశ్ లోకాయుక్త చట్టం అధ్యాయం 11-అ లో
1999 కేరళ లోకాయుక్త చట్టం అధ్యాయం 19 లో
1981 మధ్య ప్రదేశ్ లోకాయుక్త ఏవం ఉపలోకాయుక్త అధినియమ్ అధ్యాయం 11(3) లో ఇటువంటి అధికారాలు ఉన్నాయని గమనించ గలరు.

**సవరణ 16**

17వ అధ్యాయం తరువాత 17- అ చేర్చుట వల్ల సవరణ

17 - అ

1. ప్రభుత్వోద్యోగి కాక మిగిలిన ప్రజాసేవకులందరూ ఈ చట్టం అమలైన ఆరునెలల లోపు, ఆ తర్వాత ప్రతి సంవత్సరం జూన్ 30వ తేదీ లోపు స్వతంత్ర అధికారికి తన ఆస్తులూ, అప్పులూ వివరాలు మరియు తన కుటుంబ సభ్యుల ఆస్తులూ అప్పులూ వివరాలు నిర్దేశిత విధానంలో వాంగ్మూలము తెలియజేయవలసి ఉంటుంది.

2. పైన చెప్పిన సమయం లోపు ఎవరైనా ప్రజాసేవకుని వద్ద నుంచీ అటువంటి వాంగ్మూలము అందనిచో, ఆ స్వతంత్ర అధికారి లోకా/ఉపలోకాయుక్తకు నివేదించవలెను. ఆ నివేదిక నకలును ఆ ప్రజాసేవకునికి కూడా పంపవలెను. ఈ నివేరిక అందిన రెండు నెలలలోపు ఆ ప్రజాసేవకుడు తన ఆస్తుల, అప్పుల వాంగ్మూలాన్ని తెలియజేయనిచో లోకా/ఉపలోకాయుక్త అతని పేరును రాష్ట్రంలో అత్యధిక జనాదరణ కలిగిన వార్తాపత్రికలలో ప్రచురించ వచ్చు/ లేదా ప్రచురించేలా చేయవచ్చు.

ఈ అధ్యాయంలో కుటుంబ సభ్యులు అంటే ప్రజాసేవకునిపై ఆధారపడిన తల్లిదండ్రులు, భార్య/భర్త, మరియు పిల్లలు.

**వివరణ :** ఇతర రాష్ట్ర చట్టాల్లో ఇటువంటి ఆపేక్షితాలు ఉన్నవి. వీటి వల్ల ప్రజాసేవకులపై ఎటువంటి ఆరోపణలు వచ్చినా సులభంగా, త్వరగా దర్యాప్తు చెయ్యటానికి వీలుంటుంది. 1999 కేరళ లోకాయుక్త చట్టం 22వ అధ్యాయంలో 1984 కర్ణాటక లోకాయుక్త చట్టం 22వ అధ్యాయంలో ఇటువంటి నిబంధనలు చేర్చబడ్డాయి. ★

# పోరుబాటకు సిద్ధంకండి: రైతులకు లోక్‌సత్తా పిలుపు

■ **పన్నులు పిండి కూడా వరికి బోనస్ ఇవ్వటానికి సర్కారుకు చేతులు రావటం లేదు...**

పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం రైతుల నుంచి కేవలం 1.5శాతం పన్నును మాత్రమే తీసుకుంటోంది. ఇతర రాష్ట్రాలకు బియ్యం సరఫరాపై ఆంక్షలు కూడా విధించటం లేదు. అలాంటి నేపథ్యంలో కూడా రైతుల ఆందోళనలతో దిగివచ్చి వరి ధాన్యం మద్దతు ధరకు అదనంగా క్వింటాలుకు రూ.100 బోనస్ ప్రకటించింది. దాంతోపాటు, ఇతర దేశాలకు ఎగుమతులపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని కర్ణాటక సర్కారు హామీ నిచ్చింది. అందుకు పూర్తి విరుద్ధంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10శాతం పన్నులు వసూలు చేస్తూ బియ్యం రైతుల నుంచి రూ.1500 కోట్లు తీసుకుంటున్నా, వారికి మద్దతు ధరపై రూ.200 బోనస్ ప్రకటించకుండా తాత్సారం చేస్తోంది. గత ఏడాది మద్దతు ధరనే ఈ ఏడాదీ కొనసాగిస్తోంది. వరికి బోనస్ ఇవ్వకుండా, గోదాముల్ని ఖాళీచేయించకుండా, ఇతర రాష్ట్రాలకు బియ్యం పంపిణీకి అవకాశం లేకుండా చేయటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం, మిగులు బియ్యాన్ని ఇతర దేశాలకు పంపించేందుకు అవకాశంలేకుండా కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న పూర్తి రైతు వ్యతిరేక విధానాలపై ఇక రైతులంతా పోరుబాటకు సిద్ధం కావాలి.

### గ్రామాలలో రైతు వేదికలు

పంటలకు గిట్టుబాటు ధరతోపాటు వ్యవసాయాన్ని శాశ్వతంగా బాగుచేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై రైతుల్ని చైతన్యపరిచి రాజకీయాలకు అతీతంగా పోరాటానికి ఏకం చేసేందుకు లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ఇప్పటికే వివిధ జిల్లాల్లో చేస్తున్న రైతు ఐక్యతా యాత్రలతోపాటు మరో 150 మండలాల్లో ఈనెల 20 నుంచి నలభై బృందాలతో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలి. ఇందులో వివిధ రాజకీయ పార్టీలతోపాటు స్థానిక రైతుసంఘాల ప్రతినిధులు కూడా పాల్గొనాలి. రైతు ఐక్యతా ఉద్యమం రాజకీయాలకు అతీతంగా సాగాలి కాబట్టి గ్రామస్థాయి నుంచి 'రైతు వేదిక'లను ఏర్పాటు చేసుకునేందుకు రైతులు చొరవ తీసుకోవాలి. పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించేందుకు వీలుగా ఉద్యమానికి సంస్థాగత రూపాన్ని ఇచ్చేందుకు రైతులు రాజకీయ, ఇతరత్రా విభేదాలను వీడి కదిలిరావాలి.

### ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం తప్పదు...

- వరికి మద్దతు ధరకు అదనంగా రూ.200 బోనస్ ఇవ్వాలి.
- గోదాముల సమస్య పరిష్కరించేలోగా రైతుల ఇళ్లల్లో నిల్వ చేసుకునే ధాన్యానికి తనఖా రుణాలు (ప్లెడ్జ్ లోన్లు) ఇవ్వాలి.
- రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.
- దేశంలో ఎక్కడైనా బియ్యం స్వేచ్ఛగా సరఫరా అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- మిగులు బియ్యాన్ని స్వేచ్ఛగా ఎగుమతి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతినివ్వాలని తక్షణ సమస్యలపై డిమాండ్లను రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆమోదించింది.

రైతుల తక్షణ సమస్యలపై పొరుగు రాష్ట్రం పాటి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించనందున ఇక పోరుబాట తప్ప రైతులకు వేరే మార్గం లేదని, తమ డిమాండ్ల సాధన కోసం అవసరమైతే తీవ్ర కార్యాచరణకు కూడా రైతులు సిద్ధం కావాలని లోక్‌సత్తా సమావేశం పిలుపునిచ్చింది. రైతులు సంఘటితమై గ్రామస్థాయి నుంచి ఒత్తిడి బృందంగా మారకపోతే ఈ ఏడాది వారు తీవ్రనష్టాన్ని చవిచూడాల్సి ఉంటుంది. భవిష్యత్తు అగమ్యగోచరమవుతుంది. వరితోపాటు ఇదే సీజన్‌లో వచ్చే చెరకుకు గిట్టుబాటు ధర కల్పించాలి. పామాయిల్, పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు విధానపరమైన మార్పులు చేయాలి. ★

# సమాచార కమిషన్ రూలింగ్‌ను స్వాగతించిన జేపీ

ఐఏఎస్, మరికొందరు ఉన్నతాధికారులు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఇచ్చిన స్థిరాస్తుల వివరాలను సమాచార హక్కు చట్టం కింద తప్పనిసరిగా బైటపెట్టాలని తీర్పు ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్‌కు అభినందనలు.

కేవలం ఐఏఎస్ అధికారుల ఆస్తుల వివరాలేకాకుండా అందరు అధికారుల, ఎన్నికైన ప్రజాప్రతినిధుల, న్యాయవ్యవస్థ సభ్యుల ఆస్తుల్ని కూడా తనిఖీకి ప్రజల ముందుంచాల్సుంది. మీడియా కూడా అధికారి పేరుప్రతిష్ఠలు, ఆస్తిని సంపాదించిన తీరు, బినామీ లావాదేవీల ద్వారా ఆస్తుల్ని దాచిపెట్టిన వైనం, అధికారి జీవనశైలి తదితర సంబంధితాంశాలన్నిటి ప్రాతిపదికన ఆ ఆస్తుల వివరాల స్టేట్‌మెంట్లను నిశిత పరిశీలన చేయాలి. "బైటపెట్టిన ఆస్తుల కంటే దాచిపెట్టినవి చాలా సందర్భాల్లో ఎంతో కీలకం".

# స్వయంప్రతిపత్తిగల అవినీతి వ్యతిరేక కమిషన్‌ను ఏర్పాటు చేయండి

## ప్రధానికి జయప్రకాష్ నారాయణ్ లేఖ

అవినీతి నిర్మూలనకు స్వతంత్ర ప్రతిపత్తి, సాధికారత గల అవినీతి వ్యతిరేక కమిషన్ (ఇండిపెండెంట్ యాంటీ కరప్షన్ కమిషన్-ఐ.ఎ.సి.సి)ను ఏర్పాటు చేయటంతోపాటు రెండో పరిపాలనా సంస్కరణల సంఘం నాలుగో నివేదికలోని మిగిలిన సిఫార్సుల్ని కూడా కలిపి సమగ్రమైన అవినీతి వ్యతిరేక చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలి అని లోక్‌సత్తా పార్టీ ప్రధానమంత్రి డా॥మన్మోహన్ సింగ్‌కు రాసిన లేఖలో కోరింది. 1974లో హాంకాంగ్‌లో ఏర్పాటైన ఐ.ఎ.సి.సి వల్ల అక్కడ విచ్చలవిడి అవినీతి కేవలం కొన్నేళ్లలోనే అదుపులోకి వచ్చింది. 2-జీ స్పెక్ట్రం సహా భారీ కుంభకోణాల వల్ల తలెత్తిన సంక్షోభాన్ని ఓ అవకాశంగా మలుచుకుని అవినీతి ప్రక్షాళనకు వ్యవస్థీకృత ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రధానిని కోరింది. కేవలం అవినీతిని గణనీయంగా తగ్గించటం ద్వారా మన ఆర్థికాభివృద్ధి రేటు ఏటా 1.5 నుంచి 2శాతం మేర పెరుగుతుందనటానికి శాస్త్రీయ ఆధారాలున్నాయి. "నిజాయతీ కేవలం నైతిక అవశ్యకత కాదు, పేదరికాన్ని తొలగించి, స్థిరమైన అధిక వృద్ధి రేట్లు సాధించటానికి అది ఓ తప్పనిసరి అవసరం".

ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్న అవినీతి కుంభకోణాలు, అధికార దుర్వినియోగం ఘటనల పరంపరలో 2-జీ స్పెక్ట్రం కేటాయింపుల కుంభకోణం కేవలం తాజా ఉదంతం మాత్రమే". ప్రస్తుతం ప్రభుత్వం, పార్లమెంటు, రాజకీయ పార్టీలు, మీడియా ఆ కుంభకోణం రాజకీయ పరిణామాల గురించిన చర్చకే పరిమితమవుతున్నాయి. కానీ మన ప్రస్తుత అవినీతి వ్యవస్థను ప్రక్షాళన చేయటానికి ఈ భయంకర స్కాం ఒక గొప్ప అవకాశం. ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో, ముఖ్యంగా విలువైన ప్రకృతి వనరులు, కీలకమైన మౌలికవసతులకు సంబంధించి అటువంటి విశృంఖల అవినీతికి భవిష్యత్తులో ఆస్కారం లేకుండా చేసేలా ఉండాలి.

నేరపరిశోధనాసంస్థలు, కోర్టులు, రాజ్యాంగ సంస్థలు, ప్రభుత్వం ఇప్పటివరకూ చేపట్టిన, ఇక ముందు చేపట్టబోయే చర్యలకు తోడు ఈ దిగువ చర్యలను తీసుకోవాలని జేపీ ప్రధానిని కోరారు...

1. లంచావతారాలతో కుమ్మక్కయి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చిన కార్పొరేట్ కంపెనీలు అవినీతి వల్ల లాభపడకుండా వెంటనే 2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని రద్దు చేయాలి. అవినీతితో అనర్హతతో, ఏకపక్షంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చే ఏ ఒప్పందమైనా 1872, ఇండియన్ కాంట్రాక్ట్ చట్టం సెక్షన్లు 23, 24 ప్రకారం రద్దవుతాయి. పార్లమెంటుకు, ప్రభుత్వానికి ఆ తప్పును రద్దుచేసే పూర్తి అధికారముంది. గతంలో కూడా ఇందుకు ఉదాహరణలున్నాయి.

   2007లో యూరోకాప్టర్ నుంచి 600మిలియన్ డాలర్ల విలువైన 197 హెలికాప్టర్లను కొనుగోలు చేసిన రక్షణ కాంట్రాక్ట్‌ను కేంద్ర విజిలెన్స్ కమిషన్ నివేదికను బట్టి రద్దుచేశారు. అయితే లైసెన్సు ఫీజును ఇప్పటివరకూ జరిగిన కాలానికి మినహాయించి తిరిగి చెల్లించవచ్చు. అలాగే లైసెన్సుదారుల నుంచి స్పెక్ట్రం కొనుగోలు చేసిన నిజాయతీ కొనుగోలుదారుల, సర్వీస్ ప్రొవైడర్ల న్యాయబద్ధ ప్రయోజనాలను, ప్రజాప్రయోజనాలను పరిరక్షించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

2. 2-జీ స్పెక్ట్రం లైసెన్సుల విలువ ఆధారంగా స్పెక్ట్రంను లేదా వాటాను అమ్ముకున్న లైసెన్సుదారులందరిపైనా అనూహ్య లాభాల పన్ను (విండ్‌ఫాల్ టాక్స్)ను విధించాలి. పరిమితమైన ప్రకృతి వనరుల లావాదేవీల్లో ఈ పన్ను తప్పనిసరిగా ఉండాలి.

3. అవినీతి లేదా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా చేసిన అన్ని కాంట్రాక్టులు రద్దయి, అమలుచేసే అవకాశం లేకుండా చేసేలా పార్లమెంటు నిర్దిష్ట చట్టాన్ని చేయాలి. దీనివల్ల కార్పొరేట్లు ఏ ప్రభుత్వ అధికారికీ లంచాలివ్వటానికి ముందుకు రావు. కార్పొరేట్లు నిజాయతీగా వ్యవహరించటం వల్ల పోటీకి సమానావకాశాలు పెరుగుతాయి.

4. ఉత్పత్తికి అధిక ధర, నాణ్యతాలోపం, పర్యావరణ నష్టం, అవినీతి, అక్రమాలతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించిన సందర్భాలలో ఆ నష్టానికి ఐదురెట్లు పరిహారాన్ని వసూలు చేసేలా చట్టం తేవాలి. అటువంటి కేసుల్లో పెనాల్టీ విధించటానికి స్వతంత్ర ప్రతిపత్తి, సామర్థ్యంగల ఒక అథారిటీని ఏర్పాటు చేయాలి. అమెరికాలో ఇటువంటి నిబంధనలున్న తప్పుడు క్లెయిమ్‌ల చట్టం మంచి ఫలితాలనిస్తోంది. గత 23ఏళ్లలో 10,650 కేసుల్లో 24 బిలియన్ డాలర్లను అక్కడ వసూలు చేశారు".

ఈ అంశానికున్న ప్రాధాన్యత, తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం దృష్ట్యా ఈ లేఖను పార్లమెంటు సభ్యులందరికీ కూడా పంపిణీ చేస్తున్నట్టు జయప్రకాష్ నారాయణ్ ప్రధానికి తెలియచేశారు. ★

# రాష్ట్రం అరాచకత్వం అంచున ఉంది

## జయప్రకాష్ నారాయణ్

ఏ అంశం మీదా ఒక హేతుబద్ధ విధానం, స్థిరసంకల్పం, దిశ లేకుండా ఆదేశాలు, రద్దులు చేసే పిరికి రాష్ట్రప్రభుత్వం, స్వార్థపూరితమైన ఒత్తిడి గ్రూపులు ... ఆంధ్రప్రదేశ్‌ను శరవేగంగా అరాచకత్వంలోకి నెడుతున్నాయి.

రాష్ట్రపతి ఉత్తర్వులోని వివాదాస్పద 14 (ఎఫ్)ను తొలగించేలా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర సర్కారు ఒప్పించివుంటే శాంతిభద్రతల సమస్యల్ని నివారించగలిగి వుండేది. ఆందోళనకారులు కూడా మూసివేతలకు, ఆత్మహత్యల బెదిరింపులకు దిగకుండా న్యాయబద్ధ, చట్టబద్ధ మార్గాలలో తమ సమస్యలను పరిష్కరించుకుని ఉండాల్సింది.

హైదరాబాద్ నగరంలో పోలీసు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన రాష్ట్రపతి ఉత్తర్వులోని 14 (ఎఫ్)ను తొలగించాలని మొట్టమొదట సూచించింది లోక్‌సత్తా పార్టీయే. ఫిబ్రవరి 16న అసెంబ్లీలో తాను ప్రతిపాదించి, సంశయాలున్న పార్టీలకు నచ్చచెప్పిన తర్వాత నిబంధనను తొలగించాలని మార్చి, 2010లో రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. ఇలా రాష్ట్రం నుంచి ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని ఆమోదింపచేయటంలో సర్కారు విఫలమైంది., ప్రజల మధ్య చిచ్చుపెట్టటానికి కారణమైంది. ఒక్క ఫోన్ కాల్‌తో ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశాలను అమలు చేసిన ప్రభుత్వం... అలాగే ఢిల్లీతో మాట్లాడి 14 (ఎఫ్)ను తొలగించేందుకు ఎందుకు ప్రయత్నించలేకపోయింది.

అసెంబ్లీ తీర్మానాన్ని అనుసరించకుండా పోలీసు సిబ్బందిని రిక్రూట్ చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్‌ను ఫ్రీజోన్‌గా పరిగణించటంపై సమస్య తలెత్తగానే, హైదరాబాద్‌లో పరీక్షను పెండింగ్‌లో పెట్టి, రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో నిర్వహించాలని రాష్ట్ర సర్కారు తొలుత నిర్ణయించింది. తెలంగాణ ఆందోళనకారులు ససేమిరా అనటంతో, మళ్లీ ప్రభుత్వం పరీక్షను రాష్ట్రవ్యాప్తంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించి, ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన ప్రాంతాలలో ప్రతిఆందోళనలకు తెరలేపింది.

నాటి విదేశీ, అప్రజాస్వామిక బ్రిటిష్ పాలకులు కూడా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ పాలకుల కంటే మరింత సమతుల్యతతో, పరిణతితో, విశ్వసనీయతతో, నిలకడతో వ్యవహరించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అసంబద్ధంగా, ఎప్పుడు ఏం చేస్తుందో అర్థంకాని అయోమయంగా ఉన్నాయి. బీఈడీ-డీఈడీ అభ్యర్థులు, 104 సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది... ఇలా ఎవరి సమస్యనైనా ఒక క్రమపద్ధతిలో చర్చించి పరిష్కరించే ప్రయత్నం ప్రభుత్వం చేయటం లేదు. పక్కన ఉన్న కర్ణాటకలో ప్రభుత్వం ఇక్కడి కంటే అస్థిరత్వంలో ఉన్నా... అక్కడి ప్రభుత్వం వరి రైతులకు క్వింటాలుకు రూ.100 బోనస్‌నివ్వటంతోపాటు బియ్యం ఎగుమతులపై ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తానని కర్ణాటక సీఎం హామీనిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సీఎం కనీసం రైతుల సమస్యలపై స్పందించలేదు. ప్రభుత్వ ఉదాసీనత వల్ల చెరకు, పత్తి, నూనెగింజల రైతులు తీవ్రసమస్యల్లో ఉన్నారన్నారు.

ప్రజాసమస్యల మీద ఇలా ధైర్యం లేకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వం... మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు డిజైనింగ్ పేరుతో రూ.1000కోట్లు దోచిపెట్టటం, హైదరాబాద్‌కు రూ.600కోట్ల వ్యయమయ్యే కృష్ణా మూడో దశ పథకం స్థానంలో రూ.3,500కోట్లతో ప్రయాసగా మారే గోదావరి జలాలను ఎల్లంపల్లి నుంచి తీసుకురావటం వంటి దోపిడీ కార్యక్రమాలను, పైరవీలను మాత్రం యధేచ్ఛగా చేసేస్తోంది.

రాష్ట్రంలోని ప్రస్తుత అరాచక పరిస్థితులకు కొంతమంది ప్రజలు, రాజకీయ పార్టీలు కూడా బాధ్యత వహించాలి. "హక్కులతోపాటు బాధ్యతలు కూడా ఉంటాయి. హక్కులు, బాధ్యతలు ఒకే నాణానికి రెండు వైపులు అని వారు మర్చిపోయినట్టుంది". ఎవరైనా తమ లక్ష్యం కోసం ఆందోళన చేయవచ్చు. అయితే ఆ క్రమంలో ఇతరులకు అసౌకర్యం కలిగించకూడదు. రాస్తారోకోలు, హర్తాళ్లు, బంద్‌లు వల్ల రెక్కాడితే డొక్కాడని లక్షలాది సామాన్యులు, అత్యవసర వైద్యసేవలు అందాల్సిన రోగులు నలిగిపోతారు.

**సీమాంధ్రవారు ఆందోళనల వంటి పిచ్చిపనులు చేయొద్దు**

పరీక్షను కొన్ని నెలలపాటు వాయిదా వేయటం వల్ల అనర్హులమవుతామని రాష్ట్రంలోని కోస్తా, రాయలసీమ సహా ఇతర జిల్లాల సబ్‌ఇన్‌స్పెక్టర్ అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన పన్లేదు. కొంత ఆలస్యం ఉన్నా... దరఖాస్తు చేసుకునే సమయంలోని అర్హత కొనసాగినంతకాలం వారంతా పోస్టుల ఎంపికకు అర్హులుగానే ఉంటారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర సర్కారు తమ ఉదాసీన, మొద్దు వైఖరిని వీడి రాష్ట్రపతి ఉత్తర్వు నుంచి 14 (ఎఫ్)ను తొలగించేందుకు వేగంగా చర్యలు చేపట్టాలని లోక్‌సత్తా పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈలోగా అన్ని ప్రాంతాల్లోని యువ నిరుద్యోగులు రాస్తారోకోలకు, బంద్‌లు వంటి పిచ్చిపనులకు దిగి తమ కళ్లను తమ వేళ్లతోనే పొడుచుకోవద్దని లోక్‌సత్తా కోరుతోంది. "యువత సంయమనంతో, హుందాగా వ్యవహరించాలి. విద్వేషానికి, సంకుచితవాదానికి బలికాకూడదు". ★

# పసుపుకు క్వింటాలుకు రూ.15,000 మద్దతు ధర ప్రకటించాలి

- **కోల్డ్‌స్టోరేజీలు, తనఖా రుణాలు, ఆధారిత పరిశ్రమలతో 'పసుపు' రైతుకు భరోసా ఇవ్వండి**
- **నిజామాబాద్ పసుపు రైతుల ఢిల్లీ ధర్నా యాత్రకు రైల్వేస్టేషన్‌కెళ్లి సంఘీభావం తెలిపిన జయప్రకాష్ నారాయణ్**

"ప్రపంచ మార్కెట్లో 97శాతం పసుపు పంటను అందిస్తున్నది భారతదేశమే, అందులో మూడోవంతు ఆంధ్రప్రదేశ్‌దే. అంతర్జాతీయ మార్కెట్‌ను నియంత్రిస్తూ గణనీయ లాభాలను ఆర్జించే సత్తా మనకున్నా ప్రభుత్వాల నిర్వాకం వల్ల ఏ ఏటికాయేడు మద్దతు ధర గురించి, పంట దిగుబడి గురించి పసుపు రైతులు బిక్కుబిక్కుమంటూ ఆందోళనలకు దిగాల్సి వస్తోంది". మిర్చి తరహాలో పసుపు దిగుబడికి కూడా డ్రయింగ్, పెద్దఎత్తున కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేసి తనఖా రుణాలు (ప్లెడ్జి లోన్లు) ఇవ్వాలి, మార్కెట్లో ధర వచ్చినప్పుడు అమ్ముకునే ఏర్పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలి.

పసుపునకు కనీస మద్దతు ధర, ప్రత్యేక బోర్డు, శుద్ధి కర్మాగారం ఏర్పాటు తదితర డిమాండ్లతో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 23న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు ఎ.పి ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం బయలుదేరిన నిజామాబాద్ జిల్లాకు చెందిన సుమారు నాలుగొందలమంది పసుపు రైతులకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో జయప్రకాష్ నారాయణ్ వీడ్కోలు పలికి సంఘీభావాన్ని తెలిపారు. ఆయనతోపాటు టీడీపీకి చెందిన మండవ వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్‌కు చెందిన ఈటెల రాజేందర్, సీపీఐ నేత కె. రామకృష్ణ, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కో కన్వీనర్ కోటపాటి నరసింహనాయుడు, నిజామాబాద్ రైతువిభాగం అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, లోక్‌సత్తా నేతలు జి. రాజారెడ్డి, కె. గీతామూర్తి, డా॥ మర్రి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గత ఏడాది పసుపునకు మార్కెట్ డిమాండ్ ఉండటంతో మన రాష్ట్రంలో 45శాతం విస్తీర్ణం పెరిగింది. అందుకు తగ్గ మార్కెటింగ్ ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలమవటం వల్ల ఈ ఏడు ధర పడిపోతుందేమోనన్న భయం రైతుల్లో నెలకొంది. పసుపు ఉత్పత్తి సగటున పది క్వింటాళ్లు మాత్రమే, సాగుకు రూ.లక్ష వరకూ ఖర్చవుతుంది. వీటికి కౌలు వంటి అదనపు సమస్యలు ఉన్నాయి. అందువల్ల ప్రభుత్వం తక్షణ చర్యగా పసుపు పంటకు క్వింటాలుకు రూ.15,000 ప్రకటించాలి. ప్రభుత్వం కొద్దిపాటి ఖర్చుతో ధరల్ని నియంత్రించగలిగితే, అమ్ముకునేందుకు రైతుకు మరోమార్గం ఉంటే మార్కెట్‌శక్తులు వెనక్కితగ్గుతాయి. అయితే పసుపు రైతులు తమ పోరాటాన్ని ఇంతటితో ఆగకుండా పంటను లాభసాటి చేసుకునేందుకు దీర్ఘకాలిక పరిష్కారాల కోసం పోరాడాలి. "ఈ ఏడాది పంటకు తగ్గ రేటు రాకపోతే వచ్చే ఏడాది పంట వేయకపోవటం, అప్పుడు మళ్లీ ధర ఆకాశాన్నంటటం, ఆ తర్వాత ఏడాది మళ్లీ పంటను పెద్ద ఎత్తున వేసి నష్టపోవటం... ఈ చక్రబంధం నుంచి వ్యవసాయాన్ని విముక్తి చేయాలి".

ప్రభుత్వం మార్కెట్ సుంకం రూపంలో మన రాష్ట్రంలోనే వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తోంది. ఒక్క ధాన్యం మీదనే రూ.1500 కోట్ల పన్నుల్ని వసూలు చేస్తోంది. రైతులు దగ్గర్నుంచి వసూలు చేస్తున్న ఆ డబ్బును పంట ధర పెంచటం కోసం, ధరల్ని స్థిరీకరించటం కోసం, పసుపు ఆధారిత పరిశ్రమల్ని నెలకొల్పటం కోసం, పరిశోధనాలయాల్ని నెలకొల్పి నాణ్యమైన వంగడాల్ని రూపొందించటం కోసం వినియోగించాలి. జనాభాలో 60శాతం మంది అసలైన మనుషులు నూటికి నూరుశాతం ఆధారపడి ఉన్న వ్యవసాయరంగాన్ని కేవలం ముడిసరకుగా, ఆహారావసరంగా మాత్రమే భావిస్తూ పాలకులు భవిష్యత్తు తరాలకు తీరనిద్రోహం చేస్తున్నారు. మిగిలినరంగాల్లో వారి ఆదాయం వేగంగా పెరిగిపోతున్నా రైతుల ఆదాయం మాత్రం పడిపోతోంది. దీనివల్ల గ్రామాలు నిర్జనమవుతూ లక్షలమంది ఏటా పొట్ట చేత పట్టుకుని వలసలు పోతున్నారు. "రైతు కంట నీరు సమాజానికి వినాశకరం''. దేశ ఆర్థికవ్యవస్థకు ఇది మున్ముందు పెనుప్రమాదంగా మారనున్న ఈ పరిస్థితిని మార్చాలంటే వ్యవసాయాన్ని బాగు చేయటమే పరిష్కారం.

### సంఘటిత పోరాటం చేస్తే వ్యవసాయానికి విముక్తి తథ్యం... ఢిల్లీ యాత్రల అవసరముండదు

రైతులు కులాలు, పార్టీలు, ప్రాంతాలు, పంటల పేరుతో విడిపోవటం వల్ల పాలకులు తమ దోపిడీని యధేచ్ఛగా చేయగలుగుతున్నారు. ఏ ప్రాంతంలో ఏ పంటకు అన్యాయం జరిగినా రైతులంతా ఏకమై పోరాడితేనే వ్యవసాయానికి సంకెళ్లు తెగుతాయి. అందువల్ల పసుపు, చెరకు, ధాన్యం, పత్తి, నూనెగింజలు ఇలా ఏ ఉత్పత్తి గురించైనా అందరం కలిసికట్టుగా మరో 'రైతు స్వరాజ్య పోరాటం' సాగించి రాబోయే రెండేళ్లలో వ్యవసాయాన్ని విముక్తి చేసి రైతుకు ఆదాయం, దేశానికి ఆర్థికవృద్ధిని సాధిద్దాం.

వేలు ఖర్చు పెట్టుకుని, వణికించే చలిలో ఢిల్లీకి వెళ్లి ఆందోళన చేయాల్సిన దుస్థితి పసుపు రైతులకు వచ్చే ఏడాది నుంచైనా ఉండకూడదు. ★

# కొత్త సహకార చట్టం కుట్రపూరితం, అప్రజాస్వామికం

ప్రజలు తమ ఉమ్మడి ప్రయోజనాల కోసం సొంత డబ్బుతో సంఘాలుగా ఏర్పడి పరస్పర సహకారంతో కార్యకలాపాలు నిర్వహించుకునే రాజ్యాంగ హక్కును హరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన 2010 ఆంధ్రప్రదేశ్ సహకార చట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. "కొత్తగా ఏ చట్టం చేసినా అది పాతచట్టాలకన్నా మెరుగ్గా ఉండాలి. కానీ రాష్ట్ర సర్కారు ప్రతిపాదించిన కొత్త సహకార చట్టం పాత మెరుగైన చట్టాన్ని దెబ్బతీసేదిగా తిరోగమన దిశగా ఉంది" 1964లో వచ్చిన ఆంధ్రప్రదేశ్ సహకార చట్టం లోపభూయిష్టంగా ఉండటం వల్లే 1995లో పరస్పర సహాయక సహకార సంఘాల (మ్యాక్స్) చట్టం రూపుదిద్దుకుంది. మ్యాక్స్ చట్టాన్ని దెబ్బతీయాలనే కుట్రతోనే అప్రజాస్వామికమైన కొత్త చట్టాన్ని తెచ్చేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారు. సహకార వ్యవస్థలో ప్రభుత్వ జోక్యాన్ని నివారించటానికి రాజ్యాంగ సవరణ చేయాలన్న కేంద్రం సూచనల్ని అడ్డంపెట్టుకుని చేస్తున్న ఈ ప్రయత్నాల్ని రాష్ట్రప్రభుత్వం తక్షణం నిలుపుచేయాలి. నమూనా చట్టం మీద మొక్కుబడిగా కాకుండా విస్తృత చర్చను నిర్వహించాలి.

సహకార సంఘాల్లో అవకతవకలు లేదా లోటుపాట్లపై సభ్యులు ఫిర్యాదు ఇస్తే తగిన చట్టాల ద్వారా వాటిని నివారించుకునే ఏర్పాట్లు చేసుకోవచ్చు. ఆ పరిధిని దాటి, సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా ఎన్నికల కమిషనర్‌ను నియమించాలన్న ప్రతిపాదనను లోక్‌సత్తా నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తుంది. ఇలా ఎన్నికల్లో ప్రభుత్వ జోక్యం రాజ్యాంగస్ఫూర్తికి పూర్తి విరుద్ధం. ప్రభుత్వం వద్ద సంఘాలు ఏవైనా రుణాలు తీసుకున్నా కూడా వాటిని అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) పరిధిలోనే చూడాలితప్ప ఆ సాకుతో సంఘాల మీద ఆధిపత్యం చెలాయించే అధికారం ప్రభుత్వానికి ఉండకూడదు. ఇవన్నీ మ్యాక్స్ చట్టంలో ఉన్నాయి. ప్రభుత్వం చేస్తున్న కొత్త చట్టం నమూనాలోని ప్రతిపాదనలు మ్యాక్స్‌లో ఉన్న ప్రజాస్వామిక నిబంధనల్ని దెబ్బతీసేలా ఉన్నాయి. "అందువల్ల మ్యాక్స్ చట్టాన్ని రద్దు చేయటానికి చేస్తున్న ప్రయత్నాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి. అవసరమనుకుంటే 1964లోని సహకార చట్టాన్ని రద్దుచేసి మ్యాక్స్ కంటే ప్రజాస్వామ్యయుతంగా నిబంధనలున్న కొత్త చట్టాన్ని తేవాలి".

మ్యాక్స్ చట్టాన్ని మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే 1995లో తీసుకొచ్చింది. ప్రభుత్వ వాటా లేకుండా, ప్రభుత్వ సహాయం కోరకుండా సహకార సంఘాలకు రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛతో దాదాపు 5000 ప్రాథమిక పాలసంఘాలు మ్యాక్స్ చట్టం కింద నమోదై అద్భుత ఫలితాలను సాధించాయి. సహకార సంఘాల లాభాలను సభ్యులు పంచుకోగా అందుకు భిన్నంగా ప్రభుత్వ నియంత్రణలోనే కొనసాగిన పాలసహకార సంఘాలు పతనమయ్యాయి. ప్రభుత్వ అధికారుల అవినీతి, అసమర్థత కారణంగా అనేక సహకార సంఘాలు కుప్పకూలాయి. సహకార సహకార సంఘాలను ప్రభుత్వ నియంత్రణకు తావులేకుండా స్వతంత్రంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, వృత్తిగతంగా నిర్వహించాలని బ్రహ్మప్రకాశ్ కమిటీ (1990), నమూనా సహకార చట్టం (1991), వైద్యనాథన్ కమిటీ (2005) సహా పలు నిపుణుల కమిటీలు ఘోషించాయి. యూపీఏ ప్రభుత్వపు ఉమ్మడి కనీస కార్యక్రమంలో కూడా ఇలాంటి కట్టుబాటు ఉంది. ప్రజాసమస్యలపై కనీస స్పందన కూడా చూపని ప్రభుత్వం ప్రజల హక్కుల్ని హరించటంలో మాత్రం అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తోంది. కొత్త సహకార చట్టం పేరుతో తన అప్రజాస్వామిక చర్యల్ని కట్టిపెట్టి విస్తృత చర్చను ఆహ్వానించాలి.

## మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత అవినీతి ఆరోపణలపై విచారించాలి

మాజీ ముఖ్యమంత్రి కె. రోశయ్య, ప్రధాన ప్రతిపక్ష నేత ఎన్. చంద్రబాబు నాయుడు ఒకరి మీద ఒకరు చేసుకున్న అవినీతి ఆరోపణల మీద విచారించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి, నిష్పాక్షికత గల అథారిటీని మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. అవినీతి వ్యతిరేక బ్యూరో (ఏసీబీ)... ఆ అథారిటీ పరిధిలో పనిచేయాలి. జ్యుడీషియరీ నుంచి ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రాసిక్యూషన్‌ను సహాయంగా ఏర్పాటు చేయాలి.

అడ్డూఅదుపూ లేకుండా వేలకోట్ల రూపాయలమేర సాగుతున్న అవినీతి ఈవేళ భయంకర స్థాయికి చేరుకోవటంతో రాజకీయ పార్టీల పట్ల, నేతలు, వ్యవస్థల పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. రాష్ట్రంలో సెజ్‌లకు భూముల కేటాయింపు, గనుల లీజులు, జలయజ్ఞం వంటివి మచ్చుకు కొన్ని ఉదాహరణలు ఇక్కడ అవినీతి రోజువారీ కార్యక్రమంగా మారిపోయింది.

అవినీతిని ప్రత్యర్థుల మీద రాజకీయ ఆయుధంగా ఉపయోగించటం వల్ల ఏమీ ప్రయోజనం ఉండదు. బలమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల, పటిష్ట ఏర్పాట్ల ద్వారా అవినీతిపరుల్ని త్వరితగతిన జైళ్లలో పెట్టి వారి ఆస్తుల్ని జప్తు చేస్తే తప్ప ప్రజలలో వ్యవస్థల పట్ల తిరిగి విశ్వాసం నెలకొనదు. పార్లమెంటు సభ్యులు, ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారులు పదవిలో ఉన్నా, వైదొలగినా... వారి మీద వచ్చిన అవినీతి ఆరోపణల మీద విచారించేందుకు జాతీయస్థాయిలో శక్తిమంతమైన లోక్‌పాల్ వ్యవస్థను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేయాలి. అటువంటి వ్యవస్థే రాష్ట్రస్థాయిలో కూడా రావాలి.

తమ భవిష్యత్తును దెబ్బతీసిన అవినీతి వ్యవస్థపై ముఖ్యంగా యువత తిరగబడాలి.

# జేపీ జిల్లాల పర్యటన

## కర్నూలు

### గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం వ్యవసాయంపై ఆస్తకి తగ్గిపోతోంది

**కల్లూరు :** కల్లూరు మండలం లక్ష్మీ పురం గ్రామంలో జేపీ రైతుల ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రేమరాజు, రామాంజనేయులు అనే రైతులతో పండించే పంట, వచ్చే ఆదాయం, పెట్టే ఖర్చు ఎలా ఉందన్న అంశాలను జేపీ అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షం కురుస్తున్నా వర్షంలోనే జేపీ రైతులనుద్దేశించి మాట్లాడారు. పండించిన పంటకు మార్కెట్‌లో ధరగిట్టుబాటు కాకపోవడంతో వ్యవసాయంపై ప్రజల్లో ఆసక్తి తగ్గుతోందన్నారు. నేటి తరం యువత వ్యవసాయం కంటే పరిశ్రమల వైపు మొగ్గు చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు నర్సింహగౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఓంకార్, పాణ్యం ఇన్‌చార్జీ పద్మ, డోన్ ఇన్‌చార్జి సోమశేఖర్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### రైతు శ్రేయస్సు కోసం దేశవ్యాప్త ఉద్యమం

**నంద్యాల :** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తున్నాయని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణ్ ఆరోపించారు. ఖాదర్‌బాద్ నరసింగరావు మున్సిపల్ మెమోరియల్ స్కూల్‌లో అఖిలపక్ష రైతు సంఘాల ఇష్టాగోష్ఠి కార్యక్రమం జరిగింది. గతేడాది పండిచిన ధాన్యం ప్రభుత్వ గోడౌన్లలో మూలుగుతోందని, ఈ ఏడాది ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం దిగుబడి వచ్చిందని చెప్పారు. అయితే ఈ ధాన్యానికి గిట్టుబాటు ధర వస్తుందా? లేదా. అన్న మీమాంసలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ధాన్యరాశులు పుష్కలంగా పండించినా గిట్టుబాటు ధరలేక రైతుల కళ్లలో ఆనందం కరువైందన్నారు. ఎవరిని కదిలించినా కళ్లలో నీళ్లు, గొంతులో జీర పలుకుతోందని దేశ భద్రతకు ఎలాంటి హాని లేకున్నా గోడౌన్లలో టన్నుల కొద్దీ బియ్యాన్ని నిల్వచేశారని, ఆ బియ్యాని పురుగుల తిన్నా, బూజుపట్టినా, ఎలుకలు, పందికొక్కులు తిన్నా ప్రభుత్వాలకు పట్టడదంలేదని, సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాల్లో అమ్ముకుందామనుకుంటే అనేక ఆంక్షలు విధిస్తున్నారన్నారు. గత పదేళ్లలో దేశం మొత్తం మీద 3 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇది రైతులను సంఘటితం చేసి ఢిల్లీకి సెగ తగిలేలా ఆందోళన కార్యక్రమాలను రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచా బ్రహ్మానందరెడ్డి, శంకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఓంకార్, వీరాస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, విజయేందర్ రెడ్డి, ఎస్ఏమజీద్ పాల్గొన్నారు.

### కులాల పేరుతో రైతులను విడదీస్తున్న ప్రభుత్వం

**ఆళ్లగడ్డ :** పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన రైతుల ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో జేపీ మాట్లాడుతూ అన్ని దేశాల్లో వ్యవసాయానికి రాయితీలు ఇచ్చి రైతన్నలను ప్రోత్సహిస్తుండగా మన దేశంలో అందుకు విరుద్ధంగా ఉందన్నారు. ప్రతి రైతు విభేదాలు విస్మరించి సమిష్టిగా సమస్యలపై పోరాడాలన్నారు.

### రైతు ఉద్యమం

అన్నపూర్ణ ముద్దుబిడ్డలు ఎదుర్కొంటున్న ఇక్కట్లపై లోక్‌సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణ ఉద్యమించారు. గోదాముల్లో మూలుగుతున్న లక్షల క్వింటాళ్ల ధాన్యం తక్షణమే విక్రయించి... కొత్త సరుకుకు చోటు కల్పించాలనే డిమాండుతో ఆయన కూర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో పిలుపునిచ్చారు.రైస్‌బౌల్ ఆఫ్‌ద రాయలసీమగా పేరొందిన నంద్యాలతో పాటు హంద్రీ తీర లక్ష్మీపురంలోనూ పలు వేదికలపై ప్రసంగించారు. లక్ష్మీపురంలో రాత్రి పొద్దుపోయాక కూడా వర్షం వస్తున్నా సదస్సులో మాట్లాడారు.

### ప్రభుత్వాల తీరుతోనే రైతులకు కష్టాలు : జేపీ

**ఆళ్లగడ్డ గ్రామీణ :** మద్దతు ధర ఓవైపు తగ్గుతుంటే ఇంకోవైపు వ్యవసాయంపై రైతులు పెట్టే పెట్టుబడులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. బాధిత రైతన్నలు జీవితంపై విరక్తితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రస్తుతం గోదాముల్లో మగ్గి ఉన్న ధాన్యంలో కోటి టన్నుల ధాన్యం విక్రయిస్తే దాదాపు రూ॥30వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి లభిస్తుందని అందులో కొంత మొత్తాన్ని రైతులకు గిట్టుబాటు ధర పెంచేందుకు వెచ్చిస్తే సమస్య కొంతైనా తీర్చవచ్చన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు జగన్నాథరెడ్డి, జగన్మోహన్ రాజు, రాష్ట్ర కార్యదర్శి ఓంకార్, జిల్లా కార్యదర్శి నరసింహులు, ఆళ్లగడ్డ ఇన్‌ఛార్జి రాధకృష్ణ, నిర్వాహకులు సూర్యనారాయణ, వెంకటరమణ, రాఘవేంద్ర, బాజాపా నేత బోరెడ్డి లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

### 'ఉపాధి'ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

**ఆళ్లగడ్డ టౌన్ :** నవంబర్ 14: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. గత 50 ఏళ్లుగా మన ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుండటంతో అన్నదాతలు పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయారన్నారు.

### రైతు సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

**నంద్యాల రూరల్ :** రాష్ట్ర గవర్నర్ నరసింహన్ తన ధర్నాన్ని

నిర్వర్తిస్తున్నారని జయప్రకాష్ కితాబు ఇచ్చారు. రాష్ట్రంలో పరిస్థితులు ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారని ఇది మంచి నిర్ణయమని అన్నారు. దేశంలో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేసి దీని ద్వారా న్యాయమూర్తుల నియామకం చేపట్టాలని లోక్‌సత్తా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు విశ్వనాథ్ రెడ్డి, కొత్తపల్లె భాస్కర్‌రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, శ్రీరాములు, మధుసూదన్ రావు, వెంకటేశ్వర్లు లోక్‌సత్తా పార్టీ నంద్యాల ఇన్‌చార్జ్ ఎస్.ఎ.మజీద్, మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఏవీఆర్‌ప్రసాద్, వీరస్వామి, నరసింహులు, రామచంద్రారెడి, ఓంకార్, జగన్మోహన్, రంగరావు, రషీద్ పాల్గొన్నారు.

**హిజ్రాల సమస్యలను పరిష్కరించండి :**

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హిజ్రాల సంఘం గౌరవాధ్యక్షుడు విజయ్ కుమార్ జేపీకి వినతిపత్రం సమర్పించారు. శాసనసభ సమావేశాల్లో వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తేవాలని కోరారు.

### దేశవ్యాప్తంగా వస్తువుల రవాణాను స్తంభింపచేయాలి : జేపీ

**నంద్యాల :** రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా వస్తువుల రవాణా బంద్ చేయించాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా నంద్యాలలో మున్సిపల్ హైస్కూల్ అవరణలో జరిగిన అఖిలపక్ష రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల పాటు మన వస్తువులకు ధర రాకుండా పరిశ్రమలు క్షోభపెడుతున్నాయన్నారు. పరిశ్రమలు బాగుపడాలని కోరుకుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా ట్రక్కులు, వ్యాగన్లు బంద్ చేయించాలన్నారు. 40 సంవత్సరాల పాటు వ్యవసాయరంగం లోని గుండెకోత పరిశ్రమరంగంలో ఉన్నవారికి అర్థం కావాలన్నారు. దేశం మేల్కొనాలన్నారు. ఉప్పుసత్యాగ్రహం తరహాలో పోరాటం చేస్తామన్నారు. చట్టాల్ని ఉల్లంఘించకూడదని భావిస్తున్నాం, గిట్టుబాటు ధర కోసం ఉల్లంఘించక తప్పదన్నారు. వ్యవసాయం దెబ్బతింటే దేశం దెబ్బతింటుందని, పంటలకు గిట్టుబాటు ధర లభించక దేశవ్యాప్తంగా 3 లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు.

### గిట్టుబాటు ధరల కోసం సర్కారుపై పోరు : జేపీ

**నంద్యాల :** లిందులో భాగంగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగియించి రైతులు పండించిన పంటను పక్క రాష్ట్రాల్లో అమ్ముతామన్నారు. ఈ దేశంలో అరెస్టులు చేసినా, లాఠీచార్జి చేసినా వెనుకాడే ప్రసక్తే లేదుని ఈ పోరాటంలో రైతులందరూ పాల్గన్నాలని పిలుపునిచ్చారు.

### రవాణా రంగాన్ని స్తంభింప చేస్తాం : జేపీ

**నంద్యాల :** వ్యవసాయ రంగం నాశనం కాకుండా ఉండటానికి ప్రభుత్వంపై పోరాడేందుకు రైతులు సంఘటితం కావాలని లోక్‌సత్తా అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ పిలుపునిచ్చారు. అదివారం కర్నూలు జిల్లాలోని నంద్యాలలోర మున్సిపల్ హైస్కూల్ మైదానంలో లోక్‌సత్తా ఆధ్వర్యంలో అఖిలపక్ష రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జేపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ రంగ విముక్తి కోసం త్వరలో మూడు రోజుల పాటు ప్రజలకు ఇబ్బంది కలగకుండా వస్తు రవాణా రంగాలైన రహదారులు రైల్వేలను స్తంభింప చేస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా చట్టాన్ని ఉల్లంఘించి వేలాది మంది అరెస్టు అవుతామని వెల్లడించారు. ప్రపంచ మార్కెట్‌లో బీపీటి బియ్యం 9 కిలో నంచి 24 నుంచి 27 డాలర్లు పలుకుతోందని రాష్ట్రంలో లక్షల టన్నుల బియ్యం ప్రభుత్వ గోదాముల్లో మూలుగుతోందని ఆందోళన చెందారు. గోదాముల్లో కుళ్లిన ధాన్యాన్ని పదవుల్లో ఉన్న నిజమైన పందికొక్కులు (ప్రజాప్రతినిధులు) తింటున్నాయని ధ్వజమెత్తారు. ధాన్యం ఎగుమతులకు మంత్రి శరద్‌పవార్ అనుమతించటం లేదన్నారు. ఇటు ముఖ్యమంత్రి రోశయ్య పక్క జిల్లాకీ ధాన్యం తరలించటానికి అనుమతించటంలేదని విమర్శించారు.ప్రస్తుతం రైతుల పరిస్థితి కూలీలకన్నా ఘోరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సత్తెపల్లిలో ఎఫ్.సి.ఐ. గోదాములో ఆరు ఎకరాల వరి రైతు హమాలీగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు.

## ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య సంబంధాలు దెబ్బతినటం మంచి పరిణామం కాదు

రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల రోడ్డెక్కటాన్ని బట్టి ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య సంబంధాలు దెబ్బతిన్నట్టుంది. ఇది అంత మంచి పరిణామం కాదు. "ప్రభుత్వం ఎన్నికైనది, ప్రభుత్వోద్యోగులు ఎంపికైన వారు... ఉద్యోగులు సక్రమంగా పనిచేసే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే". ప్రస్తుత పరిస్థితిని సరిదిద్దేందుకు ప్రభుత్వం చొరవ తీసుకుని ఉద్యోగులతో చర్చించి ప్రజలపై పెనుభారం లేకుండా వారి న్యాయబద్ధ డిమాండ్లను పరిష్కరించాలి. ఉద్యోగులు కూడా తాము ప్రజాసేవకులమని గుర్తించి సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారాన్నందించాలి. మరోవైపు, రాష్ట్రంలో నిజాయతీగా పనిచేసే అధికారులున్నా వారు పనిచేయలేని దుష్పరిపాలన జరుగుతోంది. గత ఐదారేళ్లుగా ఈ ధోరణి పెరిగిపోయింది. ఫ్యాక్షన్లు, ఒత్తిళ్లు, జోక్యాలు ఉద్యోగుల పనితీరును దెబ్బతీస్తున్నాయి.

# కడప

## రైతులను చంపడం ప్రభుత్వ లక్ష్యం కారాదు

**వారి జీవితాలతో ఆడుకోవద్దు - జయప్రకాష్ నారాయణ్**

**బద్వేలు :** స్వేదం చిందించి రైతులు పండించిన ధాన్యానికి ధరలు లేకపోవడానికి, అప్పుల పాలై వారు ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రభుత్వమే కారణమని కడప జిల్లా బద్వేలు బాలుర హైస్కూల్ ఆవరణలో జేపీ రైతులతో సమావేశమయ్యారు. రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేకుండా చేసి వారి చావునే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఆ బాటను విడనాడి, వారి సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని డిమాండ్ చేశారు. ఉల్లిధరలు పెరిగినపుడు గతంలో రెండుసార్లు ప్రభుత్వాలు కూలిపోయాయని, ఉల్లిధరలు తగ్గి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదని ఆయన అన్నారు. వరి ధాన్యం పండించిన రైతులకు సరైన ధరలు లేని దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని జేపీ మండిపడ్డారు. రైతులు చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇస్తామే గాని, రేట్లు మాత్రం పెరగనీయమన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. రైతుల బతుకు నాశనం చేస్తున్న ప్రభుత్వానికే ఓట్లు వేయడం వల్ల ఇలాంటి పరిస్థితులు రాష్ట్రంలో దాపురిస్తున్నాయని అన్నారు. రైతులు భోళాశంకరులు, వెర్రి నాగన్నలు అని రాజకీయ నాయకులు భావించడం వల్లే గిట్టుబాటు ధరలు కల్పించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. వ్యవసాయరంగాన్ని రక్షించుకోకపోతే దేశం నాశనమవుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది రైతులు ఉండగా 60 లక్షల మంది కౌలుదారులు ఉన్నారని, మూడు కోట్ల 60 లక్షల ఓట్లు రైతుల చేతిలో ఉన్నాయని, కులాలు, వార్గాలతో అవినీతి రాజకీయ నాయకులను రైతులు గద్దె నెక్కిస్తుండడం వల్లే వారి జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. ఐకమత్యంగా ఉండి రైతుల సంక్షేమం కోరే నాయకులను ఎన్నుకోవాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకం కింద ఉత్తుత్తి పనులు చేపట్టడం ద్వారా లక్షలాది రూపాయలు ఉపయోగపడేవిధంగా చేపట్టాలని, వ్యవసాయరంగం బాగుపడాలంటే సంకెళ్లు లేకుండా స్వేచ్ఛగా వదిలేయాలన్నారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వం చేస్తున్న మోసాల గురించి గ్రామస్థాయిలో పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టాలని ఆయన తెలిపారు. అప్పటికీ స్పందించకపోతే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ఆయన రైతులకు సూచించారు. ప్రభుత్వంలో మార్పు రాకపోతే అవసరమైతే ఆర్థిక వ్యవస్థను రైతులు స్తంభింపచేసేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా రాయలసీమ కో ఆర్డినేటర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి జగన్నాథరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.జగన్ మోహన్‌రాజు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, స్థానిక నాయకులు ఆవుల శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా చైతన్యవంతులు కావాలి

**మైదుకూరు :** నవంబరు 13: రాజకీయాలకు అతీతంగా చైతన్యవంతులైనప్పుడే ప్రభుత్వం తన విధానాలను మార్చుకుంటుందని ఓట్లు ఎవరికైనా వేసుకోండి.. వరి ధాన్యం మద్దతు ధర కోసం ఇప్పుడు చైతన్యవంతులై పోరాడుదాం రండి అని జేపీ పిలుపునిచ్చారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరిసాగు రైతులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో మాట్లాడారు. పండించిన పంటను ధైర్యంగా అమ్ముకోగలను అని రైతు ధీమాగా ఉండాలన్నారు. మనం పండించిన పంట ధాన్యాల ధరలు విదేశాల్లో ఏడురెట్లు అదనంగా ఉన్నాయన్నారు. ఉపాధాహామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. బ్రాందీషాపులు తీసేస్తే రైతు కూలీల బతుకులు బాగుపడుతాయన్నార ఈ ఇష్టాగోష్ఠిలో రైతు సంఘం నాయకులు పోలుకొండారెడ్డి, డీ.ఎన్ నారాయణ, బీపీ ప్రతాప్, లెక్కల వెంకటరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల దిగుబడుల ధరల పెంపు ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలి : జేపీ

**దువ్వూరు :** నవంబరు 13: దేశానికి వెన్నెముక అని చెప్పుకునే రైతాంగం పట్ల ప్రభుత్వం వారి దిగుబడులకు ధర పెంచేలా లక్ష్యంగా ఉండాలే తప్ప తగ్గించే విధంగా విధానాలను రూపొందించవద్దని, జిల్లాలో ధాన్యం ధర పెంచే విషయంపై రైతులతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో భాగంగా దువ్వూరులో రైతు సదస్సులో జేపీ ప్రసంగించారు. మైదుకూరు నియోజక వర్గంలో కేపీ ఉల్లి వర్ష ప్రభావంతో దిగుబడి తగ్గుతోందని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మాజీ ఎంపీపీ నడిపి ఓబయ్య, మైదుకూరు లోక్‌సత్తా ఇన్‌ఛార్జి జంపా తిరుపతి, మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## సంక్షోభంలో వ్యవసాయ రంగం

**పాలకుల అసమర్థతే కారణం - దగా, దోపిడీ ప్రభుత్వ లక్ష్యం**

**రైతుల కష్టాన్ని బొక్కుతున్న పదవుల్లోని పందికొక్కులు**

**కడప :** నవంబర్ 13: దేశంలో, రాష్ట్రంలో ఇప్పటి వరకు పాలకుల అసమర్థత, స్వార్థం కారణంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిపోయిందని, రైతులు వలసలు పోయే పరిస్థితి దాపురించిందని, రైతులు, రైతు కూలీలు, కౌలుదారులను దగా, దోపిడీ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాలు ముందుకు పోతున్నాయని, ఈ పార్టీ ఆపార్టీ అని కాక అన్ని పార్టీల పాలకులదీ ఒకే తీరని, రాష్ట్రంలో చిన్న చిన్న సబ్సిడీలతో రైతులను ఊరిస్తున్నారే తప్ప పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఎగుమతికి 10 శాతం పన్ను విధించిన ఘనత ఏపీ ప్రభుత్వానికే దక్కిందని జేపీ అన్నారు.

పొరుగున ఉన్న కర్నాటకలో కేవలం 1.05 శాతం మాత్రమే పన్ను ఉండడం గమనార్హమన్నారు. ఈ రాష్ట్రంలోని రైతు తాను పండించిన పంట ఎక్కడా అమ్ముకునే వీలులేని దౌర్భాగ్య చట్టాలు చేశారని, హైదరాబాద్ కేంద్రంగా పర్మిట్లను అమ్ముకుంటున్న వారిని అధికారులు లంచాలు మేసి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్నారన్నారు. అమెరికా అధ్యక్షుడు ఒబామా పొగడ్తలకు పొంగిపోతూ పాలకులు ఈ దేశం వెలిగి పోతోందని అపోహల్లో ఉన్నారన్నారు. 12 శాతం పారిశ్రామిక అభివృద్ధి చెందిందని చెప్పుకోవడం హాస్యాస్పదమని, వ్యవసాయ రంగం అభివృద్ధి గురించి ఏమని బదులిస్తారన్నారు.

**సంఘటిత ఉద్యమం తప్పనిసరి**

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కుల, మత, పార్టీలకతీతంగా సంఘటిత ఉద్యమం తప్పనిసరని వ్యవసాయం గురించి అవగాహన ఉన్న యువత ముందుకు రావాలని అప్పుడే జాతీయస్థాయిలో రాష్ట్ర వ్యవసాయ రంగం అధోగతిపై చర్చించేందుకు అవకాశం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు.

**ప్రజలను మత్తులోకి దించుతున్నారు**

వ్యవసాయం రంగం సంక్షోభంలో కూరకు పోయి 60 శాతం మంది ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారిని ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం మద్యం మత్తులోకి దించుతున్నదని, ఆయిన వారి కోసం యల్లంపల్లి బ్యారేజీ పనుల పేరుతో కేవలం డిజైన్‌లకే వెయ్యి కోట్లు ఖర్చు చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఓ వైపు మద్యం మత్తు, మరో వైపు అవినీతితో ప్రజలు కుంగి పోతున్నారన్నారు. రాష్ట్ర విభజన ఉపద్రవం కాదు.. అదే సమయంలో సంజీవిని కాదన్నారు. రాష్ట్రం విడిపోయినంత మాత్రన ఆ ప్రాంతం వారికి ఉద్యోగాలు వస్తాయని, సాగుజలాలు లభిస్తాయని అనుకోవడం పొరపాటన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు డిమాండ్ చేసే హక్కు వారికుందని అంత మాత్రాన ఏదో అయిపోయినట్లు ఆర్భాటం చేయడం ఎవరికి తగదన్నారు.

జస్టిస్ శ్రీకృష్ణ అపార వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అన్నారు. శ్రీకృష్ణ కమిటీలోని సభ్యులు కూడా వారి ప్రవర్తనపై వారే సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. దేశంలో అందరూ అవినీతి పరులు కాదని, ప్రధాన మంత్రిమన్మోహన్ సింగ్, కేంద్రమంత్రి ఆంథోని, బీజేపి నేతలు అద్వాని, మోడీ తదితరులు మచ్చలేని వారని కితాబిచ్చారు. కేంద్రమంత్రి రాజాలాంటి అవినీతి పరులు కూడా లేక పోలేదని పేర్కొన్నారు.

## బ్రహ్మంసాగర్ నీటికోసం జేపీకి వినతి

**బద్వేలు :** బ్రహ్మంసాగర్ జలాశయం నుంచి వద్దమాని చిదానందం లోయర్ సగిలేరు ప్రాజెక్టుకు రెండు టీఎంసీల నీటిని శాశ్వితంగా సరఫరా చేయాలని బద్వేలు పెద్దచెరువు నీటి సంఘం అధ్యక్షుడు సంగసానిశివయ్య బద్వేలుకు వచ్చిన లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ కు వినతి పత్రం అంద చేశారు. లోయర్ సగిలేరు ప్రాజెక్టు కింద 36 చెరువులు, కుంటలు ఉన్నాయని, వాటి కింద అధికారికంగా 12,868 ఎకరాల ఆయకట్టు ఉండగా, అనధికారికంగా మరికొన్ని వేల ఎకరాలు ఉందన్నారు. రైతులు ప్రతి సంవత్సరం వరిసాగు చేయడం, చెరువుల్లో నీళ్లు అయిపోతే ప్రతి సంవత్సరం తాత్కాలికంగా రెండు టీఎంసీల నీరు బహ్మంసాగర్ నుంచి మరలించడం జరుగుతోందని, ప్రతిసారి ప్రభుత్వ అనుమతి పొందడం, వరి పండించడం రైతులకు చాలా ఇబ్బందికరంగా ఉందని, బ్రహ్మంసాగర్ నుంచి లోయర్ సగిలేరు ప్రాజెక్టుకు రెండు టీఎంసీల నీరు విడుదలకై అసెంబ్లీలో చర్చించి జీవోఇప్పించాల్సిందిగా ఆయన ఆ వినతి పత్రంలో కోరారు.

## లోక్‌సత్తా ఇష్టాగోష్టిలో రైతుల వాణి

**బద్వేలు :** రైతు యాత్రలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో లోక్‌సత్తా నిర్వహించిన రైతులతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి రైతులు పాల్గొని వ్యవసాయ రంగంపై తమ అభిప్రాయాలను జయప్రకాష్‌నారాయణతో పంచుకున్నారు.

**కౌలుదార్లు దొరకడం లేదు:** రైతులకు వ్యవసాయం భారం కావడంతో భూములను కౌలుకు ఇస్తామన్నా గిట్టుబాటు కాదని కౌలుదారుల ఎవరూ ముందుకు రావడంలేదు. దాంతో రైతులు భూములను బీడుగా వదిలేస్తున్నారు – రామకృష్ణారెడ్డి, రైతు, బి.కోడూరు మండలం.

**వ్యవసాయం జూదంలా మారింది:** వ్యవసాయం జూదంలా మారింది. పంటసాగు చేసిన తర్వాత చేతికి వచ్చేంత వరకు నమ్మకంలేదు. గిట్టుబాటు ధరలేకపెట్టుబడి కూడా చేతికి రావడం లేదు. రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు – మెంటానరసింహారావు, చింతచెరువు.

**ఏకం కావాలి - రైతులకు జేపీ పిలుపు**

**వ్యవసాయాన్ని చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వాలు**

**బద్వేలు, మైదుకూరులో ఇష్టాగోష్టి**

**బద్వేలు :** జిల్లాలో కేసీకెనాల్, బ్రహ్మంసాగర్ కింద పంటలసాగు విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం, వ్యవసాయం లేనిదే ప్రభుత్వాలకు మనుగడ లేదన్న విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. పండించిన ధాన్యాన్ని వారే ఎగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించక పోగా గిట్టుబాటు ధర కల్పించడం లేదని, ధాన్యం

రేటు పెరగనిచ్చేది లేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఉత్పత్తి అయిన ధాన్యం పై ప్రభుత్వం పది శాతం పన్ను విధిస్తోందని, విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ధాన్యంపై పన్ను విధించడం లేదని ఇదెక్కడి చోద్యమన్నారు. మనది వ్యవసాయమే ప్రధాన వృత్తి, వృత్తిపరంగా మనం ఏకం కావాలి. ఎన్నికలప్పుడు ఎవరి రాజకీయం వారు చేసుకుందాం. ఐక్యతతో గిట్టుబాటు ధర పొందుదాం. దేశంలో వివిధ వర్గాల మాదిరి మన జీవన ప్రమాణాలు పెంచుకొందామని రైతులకు పిలుపునిచ్చారు. హింసా పద్దతిలో కాకుండా... ప్రజా జీవనానికి ఆటంకం కలుగకుండా ఉద్యమించాలన్నారు. రైతులలో ఐక్యత లేనంత కాలం వ్యవసాయం బాగుపడదన్నారు. అన్ని రాష్ట్రాల్లోను రైతన్నల సమస్య ఒక్కటే అని, అందుకే రైతాంగం బృహత్తర పోరాటానికి సిద్ధం కావాలని ఈ కార్యక్రమంలో సోషలిస్టు అభియాన్ కన్వీనర్ లెక్కల వెంకటరెడ్డి, రాయలసీమ పౌరహక్కుల సంఘం కన్వీనర్ ఎంజె.సుబ్బారామిరెడ్డి, బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ బీపీవీ. ప్రతాప్‌రెడ్డి, సహజ వ్యవసాయ కేంద్రం కన్వీనర్ పోలు కొండారెడ్డి, రైతు సంఘం నాయకులు రాజమోహన్‌రెడ్డి, గంగిరెడ్డి నాగిరెడ్డి, శివారెడ్డి, లోక్‌సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జి విజయేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తిరుపతయ్యలతో పాటు మైదుకూరు, చాపాడు, ఖాజీపేట మండలాల నుంచి వచ్చిన రైతుల పాల్గొన్నారు.

## ప్రధానికి కనువిప్పు కలిగేలా ఉద్యమం

**మైదుకూరు :** ధాన్యం ధరల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్రంలోని ప్రధానమంత్రికి కనువిప్పు కలిగించేలా ఉద్యమం చేపట్టాల్సిఉందని, సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లేలా రూ.1 మనియార్డరు చేయాలని, అందుకు ఖర్చు మరో రూ.1.30 అవుతుందని జేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో గోశెట్టి వెంకటరణయ్య, తెలుగుబాషోద్యమ సమాఖ్య నాయకుడు తవ్వాఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు ఇష్టాగోష్టిలో కంటతడి పెట్టిన రైతు

**బద్వేలు :** బద్వేలు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రైతుల ఇష్టాగోష్టిలో జేపీ ప్రసంగించారు. వ్యవసాయం ఎలా ఉందని సుబ్బారెడ్డి అనే రైతును చెప్పమనగా కంటతడి పెట్టారు. తన ఆవేదనను వెళ్లగక్కారు. వ్యవసాయానికి చేయూత కరవై భారంగా మారందని, వ్యవసాయం చేసే పరిస్థితి లేదని, తమ పిల్లలు మరో మార్గాన్ని ఎంచుకున్నారని అనగానే... అతనికి మంచి నీరు ఇప్పించిన జేపీ సభాముఖంగా ఓదార్చే ప్రయత్నం చేశారు. వ్యవసాయాన్ని కాపాడుకొనేందుకు రైతన్నలు సంఘటితం కావాలన్నారు. రైతుల అనైక్యతను ఆసరాగా చేసుకొని పార్టీలు పబ్బం గడుపుతున్నాయన్నారు. వ్యవసాయాన్ని రక్షించుకోక దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందన్నారు.

## సమర్థుడు దొరక్కనే....
## పులివెందులలో పోటీకి దూరం!
## వైబీఐతో యువతకు రాజకీయ శిక్షణ
## న్యాయవ్యవస్థలో మార్పు కోసం నివేదిక

**కడప గ్రామీణ, చిన్న చౌకు:** కడప జిల్లాలో విలేఖర్లతో జయప్రకాష్ నారాయణ ఇంటర్వ్యూ విశేషాలు...

**ప్రశ్న :** వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకమని చెప్పుకునే లోక్‌సత్తా పులివెందుల ఉప ఎన్నికల్లో వై.ఎస్.విజయలక్ష్మికి పోటీగా ఎవరినీ ఎందుకు నిలబెట్టలేకపోయింది?

**జేపీ :** సరైన అభ్యర్థి దొరకకపోవడమే కారణం. ఇందులో ప్రత్యేకం ఏమి లేదు. నిజాయితీ పరుడైన సమర్థుడైన డబ్బుకు అమ్ముడుపోని వ్యక్తి కోసం వెదికాం. నామినేషన్‌చివరి క్షణం వరకూ ఎదురుచూశాం. అలాంటి వ్యక్తి దొరకలేదు. నేనే వచ్చి ఇక్కడ పోటీ చేయలేను కదా! అందుకే విరమించుకోవాల్సి వచ్చింది.

**ప్రశ్న :** యువత రాజకీయాల్లోకి రావాలని ప్రతిసారి చెప్పే మీరు వారిని ప్రోత్సహించడానికి ఏం చేస్తున్నారు?

**జేపీ :** వైబీఐ (యూత్ ఫర్ బెటర్ ఇండియా) ద్వారా యువతకు రాజకీయ శిక్షణలు ఇవ్వబోతున్నాం. మరికొన్ని రోజుల్లో ఇది మొదలవుతుంది. విషయ పరిజ్ఞానం, అవినీతిపై సమరశంఖం పూరించగల నాయకులను వారి నుంచి తయారు చేస్తాం. ఇది పూర్తిగా పార్టీ కార్యక్రమం కాదు. లోక్‌సత్తా నాయకత్వంలో వైబీఐ కొనసాగుతుంది. దీంతో సమర్థమైన కొత్త రాజకీయ నాయకులను తీసుకొస్తాం.

**ప్రశ్న :** కొత్త రాజకీయం, సమాజంలో మార్పే లక్ష్యంగా అవతరించిన లోక్‌సత్తా ఆ దిశగా చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి?

**జేపీ :** పౌరసత్వం విలువ ప్రజలకు తెలిసినప్పుడే ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలుస్తుంది. వారికి ఓటు, ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నాం. దేశంలో నిజాయతీ పరులైన ముగ్గురు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులతో కలిసి న్యాయ వ్యవస్థలో సమూల మార్పులకు ఒక నివేదిక తయారు చేస్తున్నాం. త్వరలో ప్రధానమంత్రిని కలిసి దీన్ని ఆమోదింపచేసేందుకు కృషిచేస్తాం. సమర్థమైన న్యాయవ్యవస్థ ఉంటే రాజకీయాల్లో అవినీతి తగ్గుతుంది.

**ప్రశ్న :** కడపలో సుమారు రూ॥1400 కోట్లతో అభివృద్ధి చేశామని ప్రభుత్వాధినేతలు, మేయర్ రవీంద్రనాథ్‌రెడ్డి చెబుతున్నారు? మరి అన్ని కోట్ల రూపాయల విలువైన ప్రయోజనం ఇక్కడ చేకూరిందా?

**జేపీ :** అభివృద్ధిని.. ఖర్చుపెట్టిన రూ॥కోట్లతో లెక్కగట్టకూడదు. దాని వల్ల వచ్చిన ఫలితాలు ప్రజలకు ఏ మేరకు లబ్ధిచేకూర్చాయి? ప్రజల జీవన ప్రమాణాల్లో వచ్చిన మార్పులనుబట్టి అంచనా వేయాలి. అది ఎంతవరకూ వచ్చిందో ఇక్కడి ప్రజలే తెలుసుకోవాలి.

**ప్రశ్న :** 2014 సార్వత్రిక ఎన్నికల్లో అందరి దృష్టి మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న కూకట్‌పల్లి నియోజకవర్గం మీదే ఉంటుంది. మిగతా వారికి భిన్నంగా మీరు ఎలాంటి అభివృద్ధిని ఇక్కడ చూపనున్నారు?

**జేపీ :** ఇక్కడ ప్రధాన సమస్య ట్రాఫిక్. దీని పరిష్కారానికి రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేపడుతున్నాం. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా శిక్షణ ఇస్తున్నాం. వివిధ ప్రైవేటు కంపెనీలతో మాట్లాడి వారికి ఉపాధి చూపే ప్రయత్నాలు చేస్తున్నాం. ఇది నిరంతర ప్రక్రియ. ఇక్కడ పారిశుద్ధ్య కార్మికులకు పూర్తిస్థాయిలో వేతనం ఇప్పటి వరకూ అందేది కాదు. మా పార్టీ కలుగజేసుకుని వారికి పూర్తిస్థాయిలో వేతనం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశాం. అలాగే వారి సేవలను పూర్తిస్థాయిలో అందిస్తున్నాం. ఈ నియోజకవర్గంలో అధికారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిజాయితీగా పనిచేసేందుకు అవకాశాలు కల్పిస్తున్నాం.

**ప్రశ్న :** మంచి నాయకుడిగా, వక్తగా పేరున్న మీరు అనుకున్న స్థాయిలో పార్టీని జనంలోకి తీసుకుపోవడంలో వెనుకబడ్డారు ఎందుకు?

**జేపీ :** రూ॥500 కోట్లు ఖర్చుపెట్టి నేను యాత్రలు చేయలేను. మా లక్ష్యం అధికారం కాదు. సమాజంలో మార్పు సంస్థాగతంగా ఇందు కోసం ప్రయత్నిస్తున్నాం. ప్రజలను చైతన్యం దిశగా తీసుకుపోతున్నాం. ఇందులో కొంత వరకూ సఫలమయ్యాం. ★

**2 జి స్పెక్ట్రమ్ లైసెన్సు రద్దు కోరుతూ వివిధ డిమాండ్లతో ప్రధాన మంత్రి కార్యాలయానికి పోస్టుకార్డు, రూ॥ 1 మనియార్డరు పంపిన డా॥ జయప్రకాష్ నారాయణ్**



Hyderabad,
Nov 26, 2010.

Dear Prime Minister,

It is time we put an end to corruption.

please:
- Cancel the 2 G spectrum allocation.
- Get our money back, and
- Punish the corrupt by creating a strong, independent anti-corruption commission.

Yrs truly
JNarayan

National Campaign Against Corruption.
Dr Jayaprakash Narayan,
# 806, Srinivara Towers
Somajiguda,
Hyderabad - 500 016.

POST CARD

Dr. Manmohan Singh,
Prime Minister,
R.No: 148 B, South Block,
New Delhi

PIN 1 1 0 0 0 1

Do not write or print below this line



(Space for Communication)
Dear Prime Minister,
please cancel the 2 G spectrum allocation,
Get our money back, and
punish the corrupt by creating a strong, independent anti-corruption commission.
Yrs truly
JNarayan

M.O.-8 25 Paise

DEPARTMENT OF POST INDIA
MONEY ORDER

PAY RUPEES One only -
Rs. 1/-
To Dr. Manmohan Singh
Prime Minister,
R.No: 148 B, South Block PIN 1 1 0 0 0 1
New Delhi

JNarayan
Sender's Signature

M.O. No ........ Date 26/11/2010
Rupees ........
Rs ........
Combined Oblong Stamp Assistant Postmaster
(For Official use only)
Received Rupees ........
Round M.O. Stamp Signature of Payee
Signature of witness / identifier
Oblong Stamp Signature of paying official

M.O. ACKNOWLEDGEMENT
M.O. No. ........ Date ........
(Sender's Name & Address)
Dr. Jayaprakash Narayan,
806, Srinivara Towers,
Somajiguda, Hyderabad
A.P.
PIN 5 0 0 0 1 6
Received Rupees ........
........ on ........
Date Stamp Signature of Payee

# లోక్‌సత్తా పార్టీ జిల్లాల సమాచారం

## విజయనగరం

### స్వీపరు వీధి సమస్యలను పరిష్కరించండి

**విజయనగరం:** పట్టణంలోని కొత్తపేట స్వీపరు వీధిలో పారిశుధ్యం అధ్వాన్నంగా వుందని, మరుగుదొడ్లు, సమస్య అధికంగా వుందని లోక్‌సత్తా పట్టణశాఖ మున్సిపల్ మేనేజర్ ఎం.వి. లక్ష్మి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణశాఖ అధ్యక్షులు పాలకపాటి శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఒకటవ వార్డు సమస్యలతో ప్రజలు సహవాసం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. స్పందించిన మున్సిపల్ మేనేజర్ లక్ష్మి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు లోక్‌సత్తా అధ్యక్షుడు బొద్దాన గంగులు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

### రహదారి బాగు చేయాలి

**విజయనగరం:** స్థానిక సాలిపేట గురజాడ పబ్లిక్‌స్కూల్ ఆవరణలో ఉన్న రోడ్డును బాగుచేయాలని డిమాండు చేస్తూ లోక్‌సత్తా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. లోక్‌సత్తా పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు పి. శ్రీనివాసరాజు మాట్లాడుతూ, ఈ రోడ్డు శిథిలావస్థకు చేరుకుని ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఈ విషయమై పాలకులు, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని వాపోయారు. ఈ రహదారి నుంచి శాలిపేట, ఉడా కాలనీ, బొబ్బాదిపేట, సీబీ కాలనీ ప్రాంతాల ప్రజలు ప్రతిరోజు రాకపోకలు సాగిస్తుంటారని చెప్పారు. రోడ్డు శిథిలమవడంతో ఇళ్లకు చేరడానికి చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. ఇదే రోడ్డులో రెండు ప్రధాన పాఠశాలలు ఉండటంతో విద్యార్థులు కూడా రోడ్డు దాటలేక నిత్యం ప్రమాదాల బారిన పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వర్షం పడినప్పుడు రోడ్డు చెరువును తలపిస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. అధికారులు స్పందించి ఈ రహదారిని బాగుచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కె. డానియల్, యువసత్తా అధ్యక్ష, కార్యదర్శులు పి. వెంకటరమణ, కె. దయానంద్, తాడేలు వెంకటరావు, బొద్దాన గంగులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.




### ఉపకార వేతనాలపై దర్యాప్తు చేయండి

**విజయనగరం:** పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలపై పెత్తనం చెలాయిస్తున్న విద్యాసంస్థలపై జిల్లా అధికారులు దర్యాప్తు చేయాలని జిల్లా యువసత్తా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, కె. దయానంద్‌లు కోరారు. జిల్లాలో దాదాపుగా 36 వేల మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపకారవేతనాలను మంజూరుచేస్తుందని పేర్కొన్నారు. ఈ వేతనాలను ఏటియంల ద్వారా పొందాల్సివున్నప్పటికి కొన్ని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు ఏటియం కార్డులు ఇవ్వకుండా తమ వద్దే ఉంచుకొని ప్రభుత్వం నుంచి విద్యార్థుల ఖాతాలో వేతనాలు జమ అయిన తరువాత యాజమాన్యం తీసుకోవడం విడ్డూరంగా ఉందని వివరించారు. దీనిపై జిల్లా అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపకార వేతనాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీ వేసి కళాశాల యాజమాన్యాలు, విద్యార్థుల మధ్య ఎటువంటి పొరపాటులు జరగకుండా తీసుకోవాలని కోరారు.

### సమస్యలపై పార్టీలకతీతంగా పోరాటాలు

**విజయనగరం:** రైతులెదుర్కొంటున్న సమస్యలపై పార్టీలకు అతీతంగా ఉద్యమించేందుకు లోక్‌సత్తా కృషి చేస్తుందని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు వ్యవసాయాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు రైతుని నట్టేటముంచాయన్నారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు మౌనం ప్రకటించడంతో రైతులు దిగాలుగా ఉన్నారన్నారు. తక్షణమే ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ రైతులతో నిర్వహించిన ఇష్టాగోష్టి కార్యక్రమానికి రైతుల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ఈ సమావేశంలో లోక్‌సత్తా పార్టీ

నాయకులు ఎల్ శివరామారావు, పి. వెంకటరమణ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లు అయినా మహిళలకు రక్షణ కరువే

**విజయనగరం:** గృహహింస చట్టం ఏర్పాటై అయిదు ఏళ్ళైనా మహిళలకు పూర్తిస్థాయి రక్షణ కరువైందని లోక్‌సత్తా పార్టీ మహిళాసత్తా అధికార ప్రతినిధి అనంతలక్ష్మి అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గృహ హింసచట్టం ప్రస్తుత పరిస్థితి అన్న అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అనంతలక్ష్మి మాట్లాడుతూ రోజురోజుకి మహిళలపై అనేక రకాల హత్యాచారాలు, వేధింపులు, మరణాలు, పెచ్చుమీరుతున్న చట్టం పరిధిలో రక్షణ లేకుండా ఉందన్నారు. మహిళాసత్తా జిల్లా అధ్యక్షురాలు ఎమ్. సుభద్రదేవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ పేరుతో అనేక చట్టాలు తయారు చేసినా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మహిళలకు ఏ మాత్రం అవగాహణ కల్పించలేకపోయిందన్నారు. ఇప్పటికైన జరుగుతున్న అక్రమాలను ఆపేందుకు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు కలిసి పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రతినిధి రాయి పద్మవతి, ఎస్ గీతారాణి, పి. సుధారాణి, గౌరి, శారద తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల నిలయం విజయనగరం రైల్వేస్టేషన్

**విజయనగరం:** విజయనగరం రైల్వేస్టేషన్‌లో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని గజపతినగరం నియోజకవర్గ లోక్‌సత్తా ఇన్‌చార్జి దేవర ఈశ్వరరావు అన్నారు. జిల్లాకు ప్రధాన కేంద్రమైన విజయనగరం రైల్వేస్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్లు ఉన్నప్పటికి మహిళలకు, సీనియర్ సిటిజన్‌లకు ప్రత్యేక కౌంటర్లు లేవన్నారు. సిబ్బంది కొరతతో రైల్వే స్టేషన్ నడుస్తోందని అన్నారు. స్లీపర్ క్లాస్‌లో అవసరమైన కుర్చీలు, రూమ్‌లు ప్రయాణీకులకు అనుకూలంగా లేవని అన్నారు. హైదరాబాదు, గరీబ్‌రద్, జన్మభూమి, గోదావరి, ఎక్స్‌ప్రెస్ రైలును విజయనగరం నుంచి శ్రీకాకుళం వరకు పొడిగించాలన్నారు. రాష్ట్రంలో వెనుకబడి ఉన్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని రైల్వే ప్రయాణికులకు ఇక్కట్లు తప్పటం లేదన్నారు. ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైల్లు నిలుపుదలకు విజయనగరం అనుకూల ప్రాంతం అయినప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. తిరుపతి, హైదరాబాదు, సికింద్రాబాదు ఇతర దూర ప్రాంతాలకు ప్రయాణీకులు నేరుగా వెళ్ళాలంటే వైజాగ్ వెళ్ళి నానా అవస్థలు పడాల్సివస్తోందన్నారు. జిల్లాలో సుమారు 12 వేల మంది సైనికులు డైరెక్టు ట్రైన్లు లేక సకాలంలో గమ్యాలకు చేరుకోలేక పోతున్నారన్నారు. రక్షణ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి, సీనియర్ సిటిజన్స్ ప్రత్యేక రిజర్వేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. రైల్వే బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు.



## కొత్త రాజకీయాలకు బాటలు వేయాలి

**గంట్యాడ :** రాజకీయం అంటే పక్షపాతం బంధుప్రీతి, కులం, మతం ప్రాంతం ఆధారంగా ఉండకూడదని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. లోక్‌సత్తా పార్టీ ఆవిర్భావమై నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కార్యకర్తలు చేర్పునకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగా కోటారుబిల్లి కూడలిలో బోదింకి అప్పలనాయుడు కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో 60 మందిని కొత్తగా పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే యువత నడుం బిగించాలన్నారు. వారసత్వ రాజకీయాలను తరిమికొట్టాలన్నారు. గజపతినగరం నియోజకరవ్గం ఇన్‌చార్జి ఎం.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయాలని జయప్రకాష్

నారాయణ్ కలెక్టర్ వృత్తిని వదిలి రాజకీయ పార్టీని స్థాపించి పేద ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల పోరాట సమితి కార్యవర్గ సభ్యుడు కరక వెంకటిరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు

**గంట్యాడ :** ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని, రోగులకు సరైన సదుపాయాలను ఆసుపత్రులలో కల్పించలేదని లోక్‌సత్తా గజపతినగరం నియోజకరవ్గం ప్రతినిధి ఎం.ఎస్.ఎన్. రాజు ఆరోపించారు. ప్రజలకు ఏ విధంగా వైద్యసేవలు అందుతున్నాయన్న విషయమై ఆరా తీసేందుకు మండలంలోని గంట్యాడ, పెదమజ్జిపాలెం, పిహెచ్.సిలను లోక్‌సత్తా నేతలు సందర్శించారు. గంట్యాడ పి.హెచ్.సి సందర్శించిన ఆ బృందం ఆపరేషన్ థియేటర్, మందుల గది రోగుల పడకగదులను పరిశీలించారు. మందులు, సిబ్బంది, సదుపాయాలు సమస్యల గురించి వైద్యాధికారి నాగేంద్రబాబును ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. డయేరియా రోగులకు ప్రత్యేక షెడ్డు అవసరం ఉందన్నారు. అనంతరం పాలెం పి.హెచ్.సి.ని పరిశీలించిన లోక్‌సత్తా ప్రతినిధుల బృందం వైద్యసేవలు, సిబ్బంది పనితీరు విషయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మహిళా సత్తా జిల్లా కో -ఆర్డినేటర్ ఐ. అనంతలక్ష్మి అధ్యక్షురాలు సుభద్రమ్మ యువసత్తా అధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ పాలన లోక్‌సత్తాకే సాధ్యం

**గంట్యాడ :** రానున్న కాలంలో అటు రాష్ట్రంలోను, ఇటు జిల్లాలోను నిజాయితీతో కూడిన పాలనను లోక్‌సత్తా పార్టీ అందించబోతుందని లోక్‌సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీశెట్టి బాబ్జి అన్నారు. ఆర్. రవీంద్ర చౌదరి, ఎస్. కోట లోని స్వచ్ఛంద సేవ చేస్తున్న పలువురు మహిళలు లోక్‌సత్తా పార్టీలో చేరారు. వీరికి బాబ్జీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు రాజకీయం అవినీతి మయం అయిందని అన్నారు. ఇప్పటికే ప్రజలు లోక్‌సత్తా జయప్రకాష్ నారాయణ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సూర్యారావు, నియోజకరవ్గ ఉపాధ్యక్షుడు కేవీఎస్.శర్మ, డి. నాగార్జున, మండల పార్టీ అధ్యక్షుడు ప్రతాప్‌వర్మ, కార్యదర్శి సత్యానారాయణ, నియోజకవర్గ నాయకుడు కోటేశ్వరరావు, పుణ్యగిరి వాకర్స్‌క్లబ్ సభ్యుడు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ పై లోక్‌సత్తా ఆగ్రహం

**శంగవరపుకోట :** లోక్‌సత్తా నాయకులు తహశీల్దార్‌ను కలసి పట్టణంలోని లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ ద్వారా వినియోగదారులు పడుతున్న ఇబ్బందులను తహశీల్దారుకు వివరించారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు డి. సూర్యారావు మాట్లాడుతూ జిల్లాలో భారత గ్యాస్ ఏజెన్సీ నమోదు చేసుకున్న వారం రోజులకే గ్యాస్ డెలివరీ చేస్తున్నారన్నారు. ఎస్.కోటలో మాత్రం నెంబర్ నమోదు చేసి, 40, నుండి 50 రోజులు పూర్తయినా వినియోగదారులు గ్యాస్ పొందలేక పోతున్నామన్నారు. కారణాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తహశీల్దారును కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**బొబ్బిలి :** అన్నదాతలకు అవసరమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని లోక్‌సత్తా పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, ఎ.జె.సి రామారావులకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని పక్షంలో అన్నదాతల నుంచి దళారులు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ధాన్యం మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు. రైతులు పండించేందుకు వ్యయం చేసిన మొత్తాలను దృష్టిలో పెట్టుకొని మద్దతు ధరను క్వింటాళ్లకు 1100 లతో పాటు బోనస్‌గా రెండు వేల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది వరుణుడు కరుణించడంతో అన్నదాతలకు కొంత ప్రయోజనం చేకూరుతుందన్నారు. వెంటనే మద్దతు ధర ప్రకటించే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే వారికి మరింత మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కె.గంగరాజు, దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దల కబంధ హస్తాల్లో ప్రభుత్వ భూములు

**గజపతినగరం :** పెద్దల కబంధ హస్తాల్లో గల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని తమకు అప్పగించాలని వింధ్యవాసి, కృష్ణాపురం గ్రామానికి చెందిన పలువురు దళితులు ఆ గ్రామ సర్పంచ్ ఆలమండ బంగారి ఆధ్వర్యంలో లోక్‌సత్తా పార్టీ నేతలకు వినతిపత్రాన్ని అందజేశారు. సర్వే నంబర్ 29/5 లో గల సుమారు అయిదు ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన అగ్రకులస్థులైన పెద్దలు ఆక్రమించుకున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. దళితులకు చెందవల్సిన ప్రభుత్వ భూములను పెత్తందార్లు ఆక్రమించుకున్నా అధికారులు పట్టించుకోవడం

లేదని ఆరోపించారు. భూ పంపిణీ పచ్చి బూటకమని మండల పరిధిలో  పెత్తందారులు భూ కబ్జాలకు పాల్పడుతున్న అంశం తమ దృష్టికి వచ్చిందని లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి దేవర ఈశ్వరరావు అన్నారు. ఇందిరమ్మ పథకం ఇళ్లు, పింఛన్లు అర్హులైన పేదలకు అందడం లేదని పేద దళితుల పేరును చెప్పి పెద్దలు బాగుపడుతున్నారన్నారు. తదితరులు గ్రామానికి వెళ్ళారు. ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కారానికి తాము కృషి చేయగలమని లోక్‌సత్తా పార్టీ దళితులకు హామీ ఇచ్చారు.

# శ్రీకాకుళం



## పాలకులను నిలదీయండి

**ఏడురోడ్లకూడలి:** స్థానిక సమస్యలపై బాధ్యతారహితంగా వ్యవహరించిన పురపాలక వార్డు నాయకులు ఓట్లు పొంది పనిచేయని కౌన్సిలర్లు, అధికారులను నిలదీయాలని యువసత్తా ప్రాంతీయ సమన్వయకర్త పంచాది రాంబాబు పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. లోక్‌సత్తా పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రజలతో ముఖాముఖి ప్రత్యేక కార్యక్రమంలో పురపాలక పరిధిలోని 1.4 వార్డుల్లో నవంబరు 11న పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీధిలైట్లు, మంచినీరు, రోడ్ల మరమ్మతులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పారిశుధ్య నిర్వహణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. పన్నులు చెల్లించే ప్రజలకు మౌలిక సదుపాయాలు సక్రమంగా అందించని పక్షంలో నిలదీసే హక్కు ఉందని గుర్తు చేశారు. రోజువారీ ఫిర్యాదులు స్వీకరించడానికి టోల్‌ఫ్రీ నంబరు కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు పి.రమణమూర్తి, పి. ధనుంజయ, బి.వెంకట్, పి.ఎ. నాయుడు వైకుంఠరావు, జ్యోతిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నీతి కొరవడిన పాలకులు

**శ్రీకాకుళం టౌన్ :** పాలకుల్లో నీతి కొరవడిందని యువసత్తా జోనల్ కో-ఆర్డినేటర్  పంచాది రాంబాబు అన్నారు. స్థానిక 6,8 వార్డుల్లో యువసత్తా ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రోడ్లు, పారిశుధ్యం, విద్య, వైద్యశాలల పనితీరును ఆయన ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. పన్నుల వసూలుపై పాలకులకు శ్రద్ధ ఉన్నా, అభివృద్ధి విషయంలో లేదన్నారు. మెరుగైన సేవలు పొందేందుకు సిటిజన్ చార్టర్ల అమలు పర్యవేక్షణ బాధ్యతలను ప్రజలే తీసుకునేలా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువసత్తా ప్రతినిధులు వి. జగత్‌రామ, బి. వెంకట్, పి. ధనుంజయ, పి.ఎ.నాయుడు, జ్యోతిప్రకాష్ ఉన్నారు.

## డివిజన్ ఇన్‌చార్జిల నియామకం

**ఏడురోడ్ల జంక్షన్ :** స్థానిక లోక్‌సత్తా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ స్థాయి ఇన్‌చార్జిల నియామకం జరిగింది. శ్రీకాకుళం మామిడి సత్యన్నారాయణ, పాలకొండ ఆకుల నాగేశ్వరరావు, టెక్కలి డి.కృష్ణమూర్తి రెడ్డిని డివిజన్ స్థాయి ఇన్‌చార్జిలుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కె. పోలినాయుడు, రాష్ట్ర కార్యదర్శి  డి.విష్ణుమూర్తి, జిల్లా కార్యదర్శి బి.జగదీష్, యువసత్తా జోనల్ కో-ఆర్డినేటర్ పంచాది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు నరకం చూపిస్తున్నారు : లోకసత్తా

**శ్రీకాకుళం టౌన్ :** స్థానిక లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో యువసత్తా బృందం 9,10 వార్డుల్లో పర్యటించి ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువసత్తా జోనల్ కో-ఆర్డినేటర్ పంచాది రాంబాబు తదితరులు పాల్గొని, ఆయా వార్డుల ప్రజలకు తమ సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్నివీధిలో మరుగుదొడ్లను నిర్వాహకులు పట్టించుకోవడం లేదని, మంచినీటి కుళాయి పనిచేయడం లేదని, దోమలబెడద ఎక్కువగా ఉందని వారు లోక్‌సత్తా ముందు మొరపెట్టుకున్నారు. రాధాకృష్ణా నగర్ కాలనీలో ఇళ్లకు వెల్లడానికి  వీలు లేకుండా మురికినీటితో రోడ్లన్ని నిండిపోయి ఉన్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ  ప్రజలు తమ హక్కులు పొందాల్సిన  సేవలపట్ల పాలకులు నిర్లక్ష్యం వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.  పట్టణంలో మౌలిక సదుపాయాల  కల్పనలకు

అభివృద్ధికి కేటాయించిన నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ అవినీతిపై ప్రజలతో కలసి త్వరలో ఉద్యమాలు చేస్తామని అందుకు యువత ముందుకు వచ్చి తమకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువసత్తా సభ్యులు బి. వైకుంఠరావు, వి. జగత్‌రామ్, ఎస్. మహేష్, బి. వెంకట్, కె. ధనంజయ, బి. జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

**పాలకులే ప్రజలకు శత్రువులు**

**శ్రీకాకుళం టౌన్ :** పట్టణంలో ప్రజలందరూ సమస్యలతో అల్లాడిపోతున్నారని ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం మానేసింది. లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు పంచాది రాంబాబు విమర్శించారు. పట్టణంలోని 1,4 వార్డులలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో కూడా మంచినీటి సరఫరా, చెత్తా చెదారం తొలగింపు, మురికి కాలువల, వీధిలైట్లు, రోడ్ల మరమ్మత్తులు స్థానిక పాఠశాల అంగన్‌వాడీ తదితర అంశాల నిర్వాహణ ప్రజల చేతులలో ఉండాలని, ఎక్కడ సమస్యలు అక్కడే తక్షణవే పరిష్కరించాలనే వ్యవస్థ ఉండాలన్నారు. మునిసిపాలిటీలలో వార్డు కమిటీలు ఏర్పాటు చేసిన నిధుల కేటాయింపుకు పనికివస్తున్నారని అమలు చేయడంలో విఫలమవుతున్నారని ఆయన విమర్శించారు. పాలకులే ప్రజలకు శత్రువుల్లా మారుతున్నారని ఆయన అన్నారు. ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ కాల్‌సెంటర్‌ను రోజువారి ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. రమణమూర్తి, పి. ధనుంజయ, వి.జగత్‌రామ్, బి. వెంకట్, పి.ఎ. నాయుడు తదితరులు పాల్గొన్నారు.



**రక్షిత మంచినీరు రోడ్డు పాలు**

**శ్రీకాకుళం టౌన్ :** పట్టణంలో రూ.40 కోట్లతో చేపట్టిన మంచినీటి పథకం రోడ్డు పాలవుతుందని అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో తాగేనీరు ప్రజలకందలేదని లోక్‌సత్తా పార్టీ జిల్లా యువసత్తా అధ్యక్షులు పంచాది రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 6, 7 వార్డుల్లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టి, పారిశుధ్యం పై మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, అదేవిధంగా పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజలు అనారోగ్యం పాలవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అంగన్‌వాడీ కేంద్రాలు మౌలిక సదుపాయాలు లేవని, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడంలో సరైన చర్యలు తీసుకోవడం లేదని, పారిశుద్ధ్యం వీధి దీపాలు, రోడ్లపై నీరు ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు పట్టకపోవడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

మున్సిపల్ గ్రీవెన్స్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు లేవని స్థానికులు వాపోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. వెంకటేష్, వైకుంఠరావు, పి. ధనుంజయ్, విజగత్‌రావు, పి. వెంకటేష్, చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం

**విద్యార్థిసత్తా : ఉపకార వేతనాలు అందక విద్యార్థుల ఇక్కట్లు**

**కొణిజర్ల :** ఇంజనీరింగ్, ఎంబిఎ, ఫార్మాసి విద్యార్థులు ఉపకార వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లోక్‌సత్తా విద్యార్థి విభాగం విద్యార్థి సత్తా నాయకులు కన్నెబోయిన మహేష్ యాదవ్ ఆరోపించారు. మండలం లోని ఇంజనీరింగ్, ఫర్మాసి, పీజి కళాశాలల్లో విద్యార్థులను కలుసుకొని ఉపకార వేతనాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తనికెళ్ళ, కొణిజర్ల, పెద్ద మునగాల సాంఘిక సంక్షేమ వసతి గృహాలను పరిశీలించారు. హాస్టళ్లలో మౌలిక వసతులు సక్రమంగా లేవని, ఉన్నతాధికారులు స్పందించి వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లోక్‌సత్తా వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి బాలస్వామి, విద్యార్థి సత్తా నాయకులు ఉపేందర్, కార్తీక్, రవీందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ

**విద్యార్థిసత్తా : తహశీల్దారును వెంటనే నియమించాలి**

**అర్వపల్లి :** అర్వపల్లి మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లేకపోవటం వలన విద్యార్థులు ఆదాయ కుల ధృవీకరణ పత్రాల కొరతకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థి సత్తా నాయకులు కన్నెబోయిన మహేష్ యాదవ్ అన్నారు. తహశీల్దార్ సెలవుల్లో ఉండటం మరికొద్ది మంది అధికారులు బదిలీపై వెళ్ళటంతో ఉన్న డిప్యూటీ తహశీల్దార్ ఒక్కరే ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే అర్వపల్లి మండలానికి పర్మినెంట్ తహశీల్దార్‌ను నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, గంటా మహేందర్, సుమలత, సతీష్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ పంపిణీ వికేంద్రీకరణ పైలెట్ ప్రాజెక్ట్ సారథి

# మదనమోహన్‌రావు కన్నుమూత

### ప్రగాఢ సంతాపం తెలిపిన జేపీ

లోక్‌సత్తా మాతృసంస్థ 'ప్రజాస్వామ్య సంస్కరణల పీఠం' ఏర్పాటు చేసిన 'కోర్' (కన్స్యూమర్ ఆర్గనైజేషన్ ఫర్ రెగ్యులేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ) కన్వీనర్‌గా పశ్చిమ గోదావరి జిల్లా కళ్లచెర్వు గ్రామంలో 2003లో విద్యుత్ పంపిణీ వికేంద్రీకరణ పైలెట్ ప్రాజెక్టును చేపట్టి విద్యుత్ పంపిణీ నష్టాల్ని 27 శాతం నుంచి 9శాతానికి తగ్గించి చూపిన లోక్‌సత్తా కార్యకర్త, రిటైర్డ్ ఇంజినీర్ పి. మదనమోహన్‌రావు (75) రంగారెడ్డి జిల్లా పుప్పాల గ్రామంలో కన్నుమూశారు.

కళ్లచెర్వులో 'కోర్' చూపిన బాటే ఆ తర్వాత జాతీయ విధానంగా మారింది. గుజరాత్ సహా వివిధ రాష్ట్రాలు ఇదే బాటలో నడుస్తున్నాయి. "కళ్లచెర్వులో తడికలపూడి సబ్‌స్టేషన్‌ను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి మదన్‌మోహన్ రావు ఆధ్వర్యంలో లోక్‌సత్తా చేసిన విద్యుత్ పంపిణీ నిర్వహణ వికేంద్రీకరణ వల్ల 18శాతం విద్యుత్ ఆదా అయ్యింది. అవినీతిని నిర్మూలించగలిగాం. రైతులకు ఒక్క మోటారు కూడా కాలకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించగలిగాం. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులకు నిమిషాల్లో హాజరై అంతకుముందు రోజులపాటు పట్టే రిపేర్లను కేవలం గంటల్లో పూర్తి చేశాం. ఈ మొత్తం కార్యక్రమానికీ మదనమోహన్‌రావు సమన్వయకర్తగా వ్యవహరించారు". ఈవేళ రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడితే వేలాదిమంది యువతకు గ్రామాల్లో ఉద్యోగాలు వస్తాయి.

పదవీవిమరణ చేసినా, లోక్‌సత్తా వేదికగా దేశం కోసం చిత్తశుద్ధితో, ఆదర్శప్రాయ సేవల్ని అందించిన మదనమోహన్ మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఆయన కుటుంబసభ్యులకు జయప్రకాష్ నారాయణ్ మరియు లోక్‌సత్తా నాయకులు, కార్యకర్తలు సానుభూతిని, నైతికమద్దతును తెలియచేశారు.

# డీవీఎస్ రాజుకు లోక్‌సత్తా నివాళి

"నిర్మాతగా క్రమశిక్షణతో ఎదుగుతూ తెలుగు చిత్ర పరిశ్రమకు జాతీయస్థాయిలో ఒక గౌరవాన్ని అందించిన వ్యక్తి డీవీఎస్ రాజు. ఎంతోమంది ఔత్సాహికులను ప్రోత్సహించారు. నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా విలువైన సేవలందించారు. తన హోదాల్ని, చిత్రపరిశ్రమలో తనకున్న పలుకుబడిని సామాజిక కార్యక్రమాలను వినియోగించిన రాజు మరణంతో పరిశ్రమ ఒక పెద్దదిక్కును కోల్పోయింది". డీవీఎస్ రాజు కుటుంబానికి, ఆయన మిత్రులకు జేపీ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# ఎల్.సి జైన్ మృతి దేశానికి, లోక్‌సత్తాకు పెద్దనష్టం : జేపీ నివాళి

ఎల్.సి జైన్ మృతి భారతదేశానికి, లోక్‌సత్తా ఉద్యమానికి పెద్దనష్టం. "వ్యక్తిగతంగా ఓ స్ఫూర్తిదాయక సహచరుడ్ని, గొప్ప స్నేహితుడ్ని, మార్గదర్శిని కోల్పోయాను". రాజీలేని ఆదర్శవాదం, అచంచల దీక్ష, చెక్కుచెదరని ధైర్యం, ధారాళ భావవ్యక్తీకరణ ఎల్.సి జైన్ సొత్తు. కమలాదేవి ఛటోపాధ్యాయ పర్యవేక్షణలో భారతీయ హస్తకళల పరిశ్రమను పరిరక్షించి, పెంపొందించేందుకు ఎల్.సి జైన్ పోరాడారు. ఆ పరిశ్రమ మీద లక్షలాది హస్తకళాకారులు ఆధారపడి ఉన్నారు.

అధికార వికేంద్రీకరణ కోసం ఎల్.సి జైన్ చేసిన అలుపెరుగని పోరాటం చేశారు. స్థానిక ప్రభుత్వాలకు సాధికారత కోసం లోక్‌సత్తా కోటికిపైగా సంతకాలను సేకరించిన ఉద్యమంలో జైన్ కూడా పాలుపంచుకున్నారు. అవినీతి, దోపిడీ ప్రభుత్వ యంత్రాంగం బారి నుంచి సహకార సంఘాలను విముక్తం చేసేందుకు ఆయన విస్తృత ప్రచారం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం సహకార సంఘాలపై రాజ్యాంగ విరుద్ధ చట్టాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు లోక్‌సత్తా అభ్యర్థన మేరకు ఎల్.సి జైన్ రాష్ట్ర అసెంబ్లీ కమిటీ ముందు హాజరై తన సలహానిచ్చారు. టీడీపీ ప్రభుత్వం ఆ ప్రతిపాదనను విరమించుకుని, ఆ తర్వాత ఒక ఉదార చట్టాన్ని అమలు చేసింది.

స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసం నిలబడిన ఎల్.సి జైన్... 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారు. తన జీవితమంతా గాంధేయవాదిగానే ఉన్నారు. "సమత, మానవీయత గల సమాజ సాధన కోసం స్వాతంత్ర్యానంతరం రెండు తరాల పాటు అంకితభావంతో, నిలకడగా పోరాడిన అరుదైన యోధుల్లో ఎల్.సి జైన్ ఒకరు".




రైతు చైతన్య యాత్రలో  భాగంగా కర్నూలు జిల్లాలో వేదికపై డా॥ జయప్రకాష్ నారాయణ్



రైతు చైతన్య యాత్రలో  భాగంగా కడప జిల్లాలో ప్రసంగిస్తున్న డా॥ జయప్రకాష్ నారాయణ్

RNI.Reg. No. APTEL/2010/32219
Postal Reg. No. HD/1126/2010-12




వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న డా॥ జయప్రకాష్ నారాయణ్

To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
H.No. 5-10-180/A&A1,
Band Lanes, Hill Fort Road,
Hyderabad- 500 004.

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad